


వార్త
ఆదివారం
17 మార్చి, 2024
చిరు వ్యాపారుల
సిరుల ఫుడ్డు

# చరణ్ జోడీగా జాన్వీ కపూర్



బాలీవుడ్ బ్యూటీగా జాన్వీ కపూర్‌కు మంచి క్రేజ్ ఉంది. 'దేవర' సినిమా టాలీవుడ్ ఎంట్రీతో ఇక్కడి అభిమానుల నిరీక్షణ ఫలించబోతోంది. కొరటాల-ఎన్టీఆర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా తరువాత జాన్వీ మరికొందరు స్టార్స్‌తో జోడీ కట్టే అవకాశాలు ఉన్నాయని వార్తలు వినిపించాయి. అనుకున్నట్టుగానే ఆమె మరో పెద్ద ప్రాజెక్టులో అవకాశం అందుకుంది... అదీ చరణ్ జోడీగా. ప్రస్తుతం శంకర్ సినిమాతో బిజీగా ఉన్న చరణ్ ఆ తరువాత చిత్రం బుచ్చిబాబు దర్శకత్వంలో చేయనున్నాడు. ఈ సినిమాలో జాన్వీని తీసుకోనున్నట్టుగా వార్తలు వచ్చాయి. మైత్రీ మూవీస్‌వారు ఆమెను ఎంపిక చేసిన విషయాన్ని ధ్రువీకరించారు. ఇందులో ప్రతినాయకుడిగా విజయ్ సేతుపతి కనిపించనున్నట్లు తెలుస్తోంది.

**తారాతీరం**

# కీలక పాత్రలో సంజయ్‌దత్?



అల్లు అర్జున్-డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన 'పుష్ప' చిత్రం అద్భుత విజయం సాధించింది. దీంతో 'పుష్ప 2' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే చాలా రూమర్లు వినిపించాయి. ఇప్పుడు తాజాగా ఈ సినిమాలో మరో స్టార్ అతిథి పాత్రలో నటించనున్నట్లు వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కోసం 'పుష్ప 2'లో ఓ కీలక పాత్రను ప్లాన్ చేసినట్లు వినిపిస్తోంది. పుష్ప సీక్వెల్‌లో కొన్ని కీలక పాత్రలతో పాటు పలు కొత్త పాత్రలు కూడా పరిచయం కానున్నట్లు సమాచారం. 'పుష్ప 2' కోసం అభిమానులు ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించనున్నారు.

ఆదివారం వార్త

17 మార్చి, 2024

## మంచి ముత్యాలు

నిరంతరం ఎదుటివారి మెప్పు కోసం తాపత్రయపడేవాడు తన సహజగుణాలు, మనశ్శాంతి కోల్పోతాడు.

- గాండేకర్

## విషయ విశేషం


కూల్..కూల్..గ్లాసెస్... 4

'సంఘీ'భావం....5

శాస్త్రీయత కొరవడిన రాజకీయ సర్వేలు

కవర్ స్టోరీ..6

చిరు వ్యాపారుల సిరుల పుడ్డు

3డీతో ఆపరేషన్..11

ఈవారం కవిత్వం..12

చిన్ని చిన్ని పాదాలు

మేధో విప్లవం..14

సంఘమిత్ర విజయగాథ....18

కథ.. 20

గిల్ట్

సాహిత్యం..23

'వావిళ్ల' భాషాసేవ

యూరప్‌లో రాజభవనాలు..26

జీవితంలో మంచి మార్పు రావాలంటే?...29

ఇంకా..

పుస్తక సమీక్ష

మొగ్గ

వారఫలం

వగైరా..వగైరా..


## తాజా వార్తలు

### నీరు ఆవిరయ్యేందుకు..



నీరు ఆవిరి కావాలంటే వేడి అవసరం అనే చిన్నప్పుడు చదువుకున్నాం. శాస్త్రీయంగా చెప్పాలంటే వాతావరణంలోని ఉష్ణోగ్రత అంటే, వేడి వల్లే భాష్పీభవన ప్రక్రియ జరుగుతుంది. కానీ మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన నిపుణులు తాజాగా చేసిన ఓ పరిశోధన శాస్త్ర ప్రపంచాన్ని సైతం చకితుల్ని చేసింది. అదేమంటే స్పాంజిలాంటి హైడ్రోజెల్ పదార్థంలో ఉంచిన నీటిలోకి వేడి అన్నదే లేకుండా కేవలం కాంతిని మాత్రమే ప్రసరింపజేశారు. ఆ నీరు మామూలుగా వేడి చేసినప్పటికన్నా రెట్టింపు శాతం ఎక్కువ ఆవిరిగా మారింది. ఈ విషయాన్ని స్పష్టంగా తెలుసుకునేందుకు చీకటిలో ఉష్ణశక్తిని మాత్రమే అందించి చూడగా నీరు ఆవిరైంది కానీ ఆ శాతం తక్కువగా ఉందట. ఆ తరువాత అంతేశాతం నీటిని ఎలాంటి ఉష్ణశక్తి లేకుండా కాంతికి గురిచేశారు. చిత్రంగా ఉష్ణం ఉన్నా లేకున్నా కాంతి ఉన్నప్పుడే నీరు ఎక్కుగా ఆవిరవుతున్నట్లు గుర్తించారు. దీని ఆధారంగా ఉష్ణోగ్రత అవసరం లేకుండానే ఉప్పునీటిని మంచినీటిగా మార్చే ప్రక్రియను సమర్థంగా రూపొందించవచ్చనీ, అప్పుడు సూర్యరశ్మిని ఉష్ణశక్తిగా మార్చాల్సిన అవసరం ఉండదనీ భావిస్తున్నారు.



### వార్త లేఖ

25-2-2024 వార్త,ఆదివారం అనుబంధంలో కవర్‌స్టోరీ మన భారత 'రత్నా'లు ఘనకీర్తి చరితులు, రాజకీయ చతురులు, సదా ఆదర్శమూర్తులు. ఈవారం కవిత్వం, సాహిత్యం వ్యాసాలు బాగున్నాయి. 'గురుబ్రహ్మ' సింగిల్‌పేజీ కథ బాగుంది. జరిగేది జరుగుతుంది చదివించే వ్యాసం బాగుంది.

**- పొన్నం రాజయ్యగౌడ్,** హైదరాబాద్

మీ రచనల్ని ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. sunmagvaartha@gmail.com






# కూల్..కూల్..గ్లాసెస్





వేసవికాలం వచ్చేసింది. మెల్లగా ఎండలు పెరుగుతున్నాయి. కాటన్ దుస్తులకు, కూల్ గ్లాసెస్‌కు డిమాండ్ పెరిగింది. చలువ అద్దాలు ఎవరికైనా బాగుంటాయి. పిల్లలు, స్త్రీపురుషులు అనే బేధం లేకుండా ఎవరైనా వేసుకోవచ్చు. అయితే శరీరరంగు, ఎత్తు, లావుకు తగినట్టుగా చలువ అద్దాలు ఉంటే నలుగురిలో మీరే ప్రత్యేకంగా కనిపిస్తారు. అంతేకాదు, నయాట్రెండ్‌కు మీరే శ్రీకారం చుట్టినవారుగా అవుతారు. మరి మీకు ఎలాంటి కూల్‌గ్లాసెస్ బాగుంటాయో ఎంపిక చేసుకోండి..







## 'సంఘీ' భావం



# శాస్త్రీయత కొరవడిన రాజకీయ సర్వేలు

వాణిజ్యపరంగా ఒక ప్రాజెక్ట్ చేపట్టినప్పుడు, రాజకీయంగా ఎన్నికల్లో తలపడినప్పుడు భవిష్యత్తు ఫలితాలు ఏవిధంగా ఉంటాయో అంచనా వేసేందుకు సర్వేలు కీలకంగా ఉంటాయి. వాణిజ్యపరమైన సర్వేలు చాలా గోప్యంగా, సమర్థవంతంగా నిర్వహిస్తారు. దీనికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారు. అయితే రాజకీయాల్లో సర్వేల విషయంలో మాత్రం శాస్త్రీయత విధానాలను పక్కన పెడుతున్నారు. దీనితో ఫలితాలు సరిగ్గా రావడం లేదు. అనేక సందర్భాల్లో సర్వేల్లో గెలుస్తారన్న పార్టీకి ఆశించిన సీట్లు రాకపోవడం, అభ్యర్థికి డిపాజిట్లు కూడా దక్కకపోవడం వంటి ఘటనలు జరిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. పోలింగ్ జరిగిన తరువాత ఓట్ల లెక్కింపునకు మధ్య కాలంలో జరిగే సర్వేలు మాత్రం కొంతవరకు సరైన ఫలితాలను సూచిస్తున్నాయి. వాస్తవానికి తెలంగాణలో గత డిసెంబర్ ఎన్నికలతో పోలిస్తే ఎన్నికల బరిలో హోరాహోరీగా తలపడిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అంచనాలకు అందనట్లుగా ఫలితాలు వచ్చాయి. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మంత్రులుగా ఉన్నవారు సైతం ఎన్నికల ఫలితాల తరువాత షాక్‌కు గురయ్యామని, తమ పార్టీ పరాజయం పొందుతుందని ఏమాత్రం ఊహించలేకపోయామని అన్నారు. ఇదే పరిస్థితి గెలిచిన కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో కూడా కనిపించింది. పోటీ గట్టిగా ఇచ్చామే కాని ఏకంగా ప్రభుత్వం ఏర్పాటుచేసే స్థాయిలో స్థానాలు దక్కించుకుంటామని ఊహించలేక పోయామని పార్టీ నేతలు బహిరంగంగానే ప్రకటనలు చేశారు. ఇలాంటి పరిస్థితి దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఎదురైంది. గతంలో ప్రింట్ మీడియా ఒక్కటే ప్రచార మాధ్యంగా ఉన్న రోజుల్లో సైతం సర్వేలు జరిగేవి. అవి ఎన్నికల ఫలితాలకు ఎంతో దగ్గరగా ఉండేవి. అయితే కాలక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా వచ్చిన తరువాత సర్వేలు హోరు పెరిగింది. నాణ్యత తగ్గింది. ఎవరికి వారు సర్వేలు చేసి ఫలితాలు ప్రకటించడం ప్రారంభించారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీలు సైతం ఎవరికి వారు వ్యక్తిగత సర్వేలు చేసుకుంటున్నారు. ఏపీలో వైసీపీ పెద్ద సంఖ్యలో విభిన్న రీతుల్లో సర్వేలు చేసింది. ఒక్కొక్క అభ్యర్థి పనితీరు, ప్రజల నుంచి ఎలాంటి మద్దతు ఉంది, వ్యతిరేకత ఏమాత్రం ఉందన్న అంశాలపై సర్వేలు నిర్వహించింది. తాము చేసిన సర్వేలపై విశ్వసనీయత కలగడంతో దానిని నూటికి నూరు పాళ్లు అమలుచేసేందుకు సిద్ధపడింది. సర్వేలో మార్కులు సరిగ్గా రాని వారు మంత్రులు అయినా, కీలక నేతలు అయినా వారికి టికెట్లు లేవని కొత్తవారికి అవకాశం కల్పించారు. గత డిసెంబరులో తెలంగాణలో జరిగిన ఎన్నికలకు ముందు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ సర్వేలను పట్టించుకోకుండా కొందరిని మాత్రమే పక్కన పెట్టి దాదాపు సిట్టింగ్‌లు అందరికీ టికెట్లు ఇచ్చింది. ఫలితాలు వెలువడిన తరువాత తమ పార్టీ పరాజయానికి ఇది కూడా ఒక కారణమని అధిష్టానం అభిప్రాయపడింది. అయితే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రస్తుతం ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో ఆయా పార్టీల అధినేతలు తెలంగాణ అసెంబ్లీ ఫలితాలను, ఇక్కడి పరిస్థితులను అంచనా వేసి మరీ సర్వేలు నిర్వహిస్తున్నారు. దాదాపు అన్ని పార్టీలు సర్వేలలో వచ్చిన ఫలితాలను విశ్వసిస్తూ చర్యలు తీసుకుంటున్నారు. అధికారంలో ఉన్న పార్టీకి ప్రభుత్వపరంగా ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఉంటుంది కాబట్టి అక్కడి నుంచి కొంత ఫీడ్ బ్యాక్ వస్తుంది. దీనికి తోడు ప్రైవేటు పార్టీలతో మళ్లీ సర్వేలు జరిపి రెండు ఫలితాలను బేరీజు వేసుకుంటూ ఉంటారు. అయితే ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు పూర్తిగా ప్రైవేటు సంస్థలపైనే ఆధారపడి సర్వేలు చేసుకుంటారు. అయితే ఈ సర్వేలు ఏ ప్రాతిపదికన జరుగుతున్నాయన్న అంశం కీలకంగా ఉంటుంది. అధికార పార్టీ అయితే గత ఐదేళ్లలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు, ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులతో వ్యవహరించిన తీరు వంటి అనేక అంశాలు పరిగణనలోకి తీసుకుంటారు. గత రెండు విడతల ఎన్నికల నుంచి వివిధ పథకాల పేరుతో నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ జరుగుతోంది. లబ్దిపొందిన కుటుంబాలు తమకు ఓట్లు వేస్తాయా లేదా అన్న అంశాన్ని కూడా పరిశీలిస్తారు. ప్రతిపక్షాలు అధికార పార్టీ వైఫల్యాలు తమకు ఏమేరకు లబ్దిచేకూరుతాయని లెక్కలు వేసుకుంటారు. అదేవిధంగా తాము అమలుచేస్తామని ప్రకటించిన మేనిఫెస్టో పట్ల ఓటర్లు ఏ విధంగా స్పందిస్తున్నారన్న అంశం కూడా పరిశీలిస్తారు. దేశవ్యాప్తంగా ప్రముఖ మీడియా సంస్థలు కూడా పార్టీలు, ప్రభుత్వాలతో సంబంధం లేకుండా సర్వేలు నిర్వహిస్తాయి. సర్వేలు చేసే సంస్థలతో ఒప్పందం చేసుకుని మరికొన్ని మీడియా సంస్థలు సర్వేలు నిర్వహిస్తారు. అయితే కొన్ని మీడియా సంస్థలు రాజకీయ పార్టీలకు అనుసంధానంగా, నేరుగా పార్టీ నేతల యాజమాన్యంలోనో పనిచేస్తున్నాయి. ఇలాంటి మీడియా సంస్థలు తమకు మద్దతుగా ఉన్న పార్టీలకు అనుకూలంగా ఫలితాలు వచ్చినట్లు ప్రకటిస్తాయి. ఎన్నికల ఫలితాల్లో రెండు శాతం ఓట్లతో గెలుపొందిన అభ్యర్థులు ఎక్కువ మందే ఉంటారు. తటస్థ ఓటర్లను ఆకర్షించి తమ విజయావకాశాలను మెరుగుపరుచుకునేందుకు ఇలాంటి సర్వేలపై ఆధారపడతారు. రాజకీయ పార్టీలు కూడా తమకు మద్దతుగా ఉండేవిధంగా సర్వేలను చేసి ప్రచారంలోకి తీసుకువస్తారు.అయితే ఓటర్లు సర్వే సంస్థల కంటే భిన్నమైన రీతిలో వాస్తవికంగా వ్యవహరిస్తుంటారు. దీనితో అనూహ్యరీతిలో ఫలితాలు వెలువడుతుంటాయి. పార్టీలు, ప్రభుత్వాలు కూడా సర్వేలపై ఆధారపడకుండా ప్రజలకు ఏమేరకు సేవలందించామన్న అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఆశించిన ఫలితాలు పొందుతారు.

– డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ



# చిరు వ్యాపారుల సిరుల ఫుడ్డు

**వీధి ఆహార వ్యాపారం.. భారతీయ సమాజం అనేక అంశాలు అనగా ఆహారం, సంస్కృతీ సంప్రదాయాలు, జీవన విధానం, పండుగలు, వేషధారణలు, కట్టుబాట్లు, భాష మొదలైన వాటిలో విభిన్నంగా ఉంది.**

కాలానుగుణంగా ఈ వైవిధ్యం మార్పుకు లోను అవుతూ అభివృద్ధి చెందుతూనే ఉంది. స్వాతంత్ర్యా నంతరం మారిన ఆర్థిక సరళీకృత విధానాల ద్వారా 21వ శతాబ్దంలో ఆ మార్పులు చాలావేగంతో జరిగాయి, జరుగుతు న్నాయి. అయితే మారుతున్న జీవన విధానం, ఆలోచనల సరళిలో చెప్పుకోదగిన పెద్ద మార్పు మన ఆహారపు అలవాట్లే. 1990వ దశకంలో సరళీకరణ, ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ దశలో భారతదేశంలోని అభివృద్ధి చెందుతున్న పైతరగతి వర్గం మొదటి నుండి ఆహార ప్రత్యామ్నాయాల కోసం అన్వేషణలో ఉన్న సమయంలో ఫాస్ట్‌ఫుడ్స్, జంక్‌ఫుడ్స్ రూపంలో ఈ ప్రత్యామ్నాయాలను అందించడానికి బహుళజాతి సంస్థలకు అప్పటి ప్రభుత్వాలు తలుపులు తెరిచాయి. దీనిఫలితంగా అనేక ఫుడ్‌సెంటర్ రిటైల్ చైన్‌లు తమ అవుట్‌లెట్‌లను ఇక్కడ ప్రారంభించడం జరిగింది. ఈ క్రమంలో చాలామంది శీతల పానీయాల పరిశ్రమలో పెట్టుబడి పెట్టగా, మరికొందరు చాక్లెట్లు, బిస్కెట్లు, నూడుల్స్ మొదలైన వాటిపై శ్రద్ధ పెట్టారు. అదేసమయంలో మధ్య, దిగువ మధ్య తరగతి వర్గాలకు అందిన ప్రయోజనాలతో కొంత ఆర్థిక స్థిరత్వం, ఉపాధి అవకాశాలు, మారిన జీవన విధానంలో వారిలో కొత్తదనం పట్ల కొంత ఆసక్తి, చిన్న కుటుంబాలుగా విడిపోవడం, నూతన అభిరుచులు ఏర్పడడం, చదువులు, ఉద్యోగం, ఉపాధి కొరకు దూరాభారాలు ప్రయాణం చేయడం లాంటి అవసరాలు ఏర్పడడం, సోషల్ మీడియా ప్రభావం వలన కొత్తకొత్త రుచులు, వంటలు తెలుసుకోవడం వాటిని అందుకోవాలనే ప్రయత్నంలో పోటీ పడడంలో భాగంగా ఆహార పరిశ్రమ ఎన్నడూ లేనిరీతిలో కొత్తపుంతలు తొక్కి విస్తృత అవకాశాలను అందిపుచ్చుకుంది. ఆ క్రమంలో మధ్యతరగతి, దిగువ తరగతుల పుణ్యమా అని స్ట్రీట్‌ఫుడ్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విస్తరించింది. అలాంటి స్ట్రీట్‌ఫుడ్ గురించి ఈవారం తెలుసుకుందాం

ఉదయం పూటో, సాయంత్రం సమయాల్లో అలాఅలా వీధుల్లోంచి వెళుతుంటామా ఘుమఘుమలాడే మసాలా దోశనో, ఇంతెత్తున పొంగిన వేడివేడి పూరీల ప్లేటో, దంచికొట్టే బజ్జీల వాసనో, కమ్మని పకోడీ వాసనో, లేదంటే నోరూరించే జిలేబినో..రా రమ్మనే సమోసానో, మనసును ఊదరకొట్ట పఫ్‌లో, హుషారు తెప్పించే నూడుల్స్ ఏదో ఒకటి అలా కనిపిస్తే ఇలా బండిని పక్కన పెట్టేసి పట్టు పట్టాలనిపిస్తుంది. అవును కదూ..మీకూ అంతేనా..అవును ఈరోజు మనం మనకు తెలియకుండానే వీధి ఆహారం పట్ల ఆకర్షితులవుతు న్నాం. మనల్ని మనం ఎంత కంట్రోల్ చేసుకోవాలనుకున్నా చేసుకోలేని పరిస్థితి, వీధి ఆహారం అనేది వీధులు, మార్కెట్లు, మాల్‌లు, పార్కుల వంటి బహిరంగ ప్రదేశాలలో తయారు చేస్తూ లేదా తయారు చేసిన దానిని విక్రయించే ఆహారం లేదా పానీయాలు. ఇది తరచుగా పోర్టబుల్ ఫుడ్‌బూత్ లాంటిది లేదా ఫుడ్‌కార్ట్ లేదా ఫుడ్‌ట్రక్ ద్వారా నిర్వహిస్తారు. తక్షణ వినియోగం కోసం ఉద్దేశించబడినది. ఒకప్పుడు ఈ వ్యాపారం దాదాపు ప్రాంతీయమైనవి, కాకినాడ కాజా, బందరు లడ్డులాంటివి..కానీ ఈరోజు ఇవి ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో, ప్రదేశాల్లో అందుబాటులోకి వచ్చాయి. అలాగే ఉదయం టిఫిన్, మధ్యాహ్నాన భోజనం, సాయంత్రం స్నాక్స్ రాత్రి డిన్నర్ ఏదైనా కావచ్చు,అన్నీ కూడా ఈ రోజుల్లో స్ట్రీట్‌ఫుడ్‌గా అరచేతికి అందేంత దూరంలో ఆరుబయట దొరుకుతున్నాయి.

**కవర్ స్టోరీ**

**కాళంరాజు వేణుగోపాల్**

వీటిలో కొన్ని ఫింగర్‌ఫుడ్, ఫాస్ట్‌ఫుడ్ అని వర్గీకరించబడ్డాయి. ఇవి సాధారణ హోటల్ లేదా రెస్టారెంట్ భోజనం కంటే చౌకగా ఉంటాయి. ప్రపంచంలోని వివిధ దేశాల్లోని ప్రాంతాలు, సంస్కృతుల మధ్య వీధి ఆహార రకాలు మారుతూ ఉంటాయి. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ 2022 అధ్యయనం ప్రకారం, సాధారణ రోజుల్లో 4.2 బిలియన్ల మంది ప్రజలు ప్రతిరోజూ వీధి ఆహారాన్ని ఏదో ఒక రూపంలో తింటున్నారు అంటేనే అర్థం అవుతుంది ఈ వ్యాపారం ఎంతలా విస్తరించిందో అదే వారంతంలో అయితే ఈ సంఖ్య కొద్దిగా పెరిగినా ఆశ్చర్యపోనవసరం లేదు. మంచి పోషకాలు కలిగిన వైవిధ్య భరితమైన ఆహారానికి భారతదేశం ప్రత్యేకం. ఒకప్పుడు ప్రతి ఒక్కరూ ఇంట్లో తయారుచేసిన సాత్విక భారతీయ ఆహార పదార్థాలను తీసుకునేవారు. దాదాపు బయట కొనడం అనేది అరుదు. ఇంట్లో చేసే పదార్థాలు తాజాగా ఉంటాయి. సులభంగా జీర్ణమవుతాయి. మంచి శారీరక, మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా సహాయపడతాయి. కానీ అనేక కారణాల వలన ప్రస్తుత సమాజం అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లకు క్రమేణా దగ్గరవుతుంది. మారుతున్న జీవన విధానం, పట్టణ జీవితం, ఉద్యోగ ఉపాధి ఒత్తిడి, నిరుద్యోగం, చిన్న కుటుంబాలు, సమయాభావం ఇలా అనేక కారణాల వల్ల ప్రజల జీవిత ఆహారపు అలవాట్లలో గణనీయ మైన మార్పు కనబడుతూ వస్తుంది. పట్టణ, నగర ప్రాంతాలలో పని ఒత్తిడి వల్ల ఇంట్లో వండుకోవడం తగ్గించి బయట ఆహారం తీసుకోవడం బాగా ఎక్కువైంది. ఆరోగ్యం గురించి కాకుండా నాలుకకు రుచికరమైన ఆహారం, కళ్లకు ఇంపైన ఆహారం పట్ల మక్కువ కనబరుస్తున్నారు. నాలుక అనవసరమైన డిమాండ్లను అనగా తినడం, తాగడం అనే వాటిని సంతృప్తిపరచడం విదేశీ సంస్కృతికి విలక్షణమైనది. అలాంటి సంస్కృతి మానవ నైతిక వినాశనానికి దారితీస్తుంది. మరో మాటలో చెప్పాలంటే, ఇది శరీరంలో సత్వభాగ అభివృద్ధిని నిరంతరం నిరోధిస్తుంది. ముఖ్యంగా జంక్‌ఫుడ్, శీతల పానీయాల వినియోగం క్రమేణా పెరుగుతున్నట్లు అనేక సర్వేలు తెలుపుతూనే ఉన్నాయి. జంక్‌ఫుడ్‌ను ప్రతీరోజు తినేవారు జనాభాలో 30 శాతానికి పైగానే ఉన్నట్లు అనధికార సమాచారం. ఇంకా కాస్త ఎక్కువ కూడా ఉండే ఉండొచ్చు. ఆతూ చిప్స్, గోబీ మంచురియా, నూడుల్స్, పకోడీ, బజ్జీలు, చిరుతిళ్లు, స్వీట్స్, చాక్లెట్స్, బర్గర్లు, పిజ్జాలు ఇలా చెప్పుకుంటూపోతే చాంతడంత ఉందని చెప్పవచ్చు. బడి ఈడు పిల్లల్లో దాదాపు డెబ్బయి శాతం మందికి పైగా జంక్‌ఫుడ్‌ను రోజూ ఏదో ఒక రూపంలో తీసుకుంటున్నారని పలు నివేదికలు తెలియజేస్తున్నాయి. చాక్లెట్స్, బిస్కెట్స్, సమోసా, పకోడీ, న్యూడిల్స్, ఐస్‌క్రీం లాంటివి అతిగా తినడం కారణంగా వారిలో



ఊబకాయం, తరచుగా అనారోగ్యం, రక్తపోటు, గుండెజబ్బులు లాంటి అనేక జబ్బుల బారిన పడుతున్నట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి. జంక్‌ఫుడ్ కారణంగా 2030 నాటికి దాదాపు మూడుకోట్లమంది అధిక బరువుతో బాధపడే అవకాశం ఉన్నట్లు ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ రోగం వచ్చినప్పుడు చూద్దాంలే అనే ధోరణి వల్ల వీధి ఆహార వ్యాపారం చల్లగా సాగుతుంది.

## జంక్ ఫుడ్‌కే అధిక ప్రాధాన్యత

ఈ రోజుల్లో ప్రజలు తమ ఆహారంలో బ్రెడ్, కేక్, పిజ్జా, శీతల పానీయాలు మొదలైన నిర్దిష్ట ఆహార పదార్థాలను ఒక ముఖ్యమైన అంశంగా పేర్కొంటున్నారు. అవి లేకుండా వారు తమ ఆహారం తీసుకోవడం అసంపూర్ణంగా భావించే పరిస్థితిలోకి నెట్టివేయడుతున్నారు. కేక్ లేకుండా తమ పిల్లల పుట్టినరోజు వేడుకలు అసంపూర్ణమని తల్లిదండ్రులు భావిస్తున్నారు. అనేక రకాల కారణాల వలన నేటి ఆధునిక యుగంలో ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయి. వింతవింత ఆహారపు అలవాట్లు విడుదలయ్యాయి. విదేశీ సంస్కృతిని మనదేశంలో అనుసరిస్తుండడంతో మానవుని జీవన ప్రమాణాలు సైతం పడిపోతున్నాయి. దశాబ్దకాలం కిందట చాలామంది మజ్జిగ, కొబ్బరినీళ్లు, అంబలి లేదా గంజినీళ్లు, బార్లీగింజల జావా, సంకటిలాంటివి తీసుకునే వాళ్లు. కానీ నేడు రసాయనా లతో పండించిన ఆహారం, నిల్వ ఉంచిన ఆహారం, కలుషిత పానీయాలు, నిల్వ బెట్టిన జంక్‌ఫుడ్ తీసుకోవడంతో అనేక కొత్త సమస్యలు కొనితెచ్చుకుంటున్నారు. అదేమి పాపమో ఇంటి తిండికి కాకుండా హోటల్ తిండికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు నేటి జనాలు. ప్రస్తుతం యువత, విద్యార్థులు జంకుఫుడ్‌కే ప్రాధాన్యతనిస్తున్నారు. పిజ్జ, బర్గర్‌లనే కాకుండా పాస్ట్‌ఫుడ్‌లను తింటూ రోగాలు కొని తెచ్చుకుంటున్నారు. ఆకర్షణీయ రంగులతో, రుచి కోసం వేసే రసాయనాలకు అలవాటు పడిపోతున్నారు. పిజ్జా, బర్గర్‌లనే కాకుండా పాస్ట్‌ఫుడ్‌లను తింటూ రోగాలు కొని తెచ్చుకుంటున్నారు. పెద్ద నగరాల్లో అయితే చిన్నచిన్న బడ్డీకొట్లు, ఫుడ్‌ట్రాక్‌లు తెల్లవార్లు అందు బాటులో ఉంటున్నాయి. వేళాపాలా లేని సమయంలో అమితంగా మసాల కలిపిన పదార్థాలు అతిగా తినడం వలన అనేక రకాల జబ్బుల పాలిట పడుతున్నారు. ఇక పిల్లల ఆహారంలో ఫాస్ట్‌ఫుడ్‌లు, చాక్లెట్‌లు, కృత్రిమ రుచిగల శీతల పానీయాల అధిక వినియోగం ఉంది. ఇది పిల్లల దంతాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పిల్లల వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఆహారాన్ని నమలడంలో వారి దవడలు, ప్రేగులకు అవసరమైన వ్యాయామం ఈ రోజుల్లో లేదు. ఈ వ్యాయామం లేకపోవడం వల్ల కలిగే ప్రతికూల ప్రభావం



ఏమిటంటే, దంతాలు సరళస్థాయిలో ఉండవు, వంకరగా, ఒకదానికొకటి అతివ్యాప్తి చెందుతాయి. పిల్లల దవడల పరిమాణం కూడా తగ్గుతుంది. చిన్న వయసులోనే దంతాల సమస్య వస్తుంది. కేకులు, మసాల పదార్థాలు ఎక్కువగా తినే చిన్నారుల్లో అనేక రకాల జబ్బులు ఇబ్బందులకు గురి చేస్తున్నా యని కాబట్టి తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని కోరుతుండడం విశేషం.

## పెరుగుతున్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు

మారుతున్న కాలాలనుగుణంగా పట్టణాలలో వీధికొక ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు పుట్టుకొస్తున్నాయి. ప్రజల ఆహారపు అలవాట్లను పూర్తిగా మార్చుతున్నాయి. చిన్నసైజు పట్టణాలు, నగరాల్లో కూడా అనేక రకాల పాస్ట్‌ఫుడ్ సెంటర్లు వెలుస్తున్నాయంటే మానవుని జీవనశైలిని ఏవిధంగా మారిందో అర్థం చేసుకోవచ్చు. రోజు కూలీసైతం పాస్ట్‌ఫుడ్‌కు అలవాటు పడుతున్నాడు. పర్యావసానంగా నూడుల్స్, చాట్స్, మంచూరియా, పానీపూరి, ఎగ్‌రైస్, బిర్యాని తదితర వంటకాల రుచులు ఊపందుకుం టున్నాయి. ఇతర ప్రాంతాల నుండి సరుకులు దిగుబడి కావడం తో విదేశీ వంటకాల వ్యాపారం రూ.లక్షల్లో సాగుతుంది. ప్రతి ఒక్కరూ కొత్త ఆహారాన్ని ఆరగించేందుకు ఉవ్విళ్లూరుతు న్నారు. చైనా నుంచి దిగుమత య్యే నూడిల్స్ ఆహారపు అల వాట్లు ప్రస్తుతం గ్రామగ్రామా నా పాకింది. ఈ వీధి ఆహార వ్యాపా రం ఇలా రోజురోజుకీ పెరిగి పోవడానికి కారణాలను పరిశీలిస్తే..



## మారిన జీవన విధానం

పట్టణసంస్కృతిలో ఉమ్మడి కుటుంబాలు మాయమవడం కూడా ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. పెద్ద కుటుంబాలు విడిపోయి చిన్న కుటుంబాలుగా మారడం, పిల్లలు బడులకు, పెద్దలు ఆఫీసులకు పరుగులు పెట్టడం నేడు నిత్యకృత్యం అయ్యింది. ఆ క్రమంలో తీరిగ్గా వండుకునే అవకాశం, అవసరం ఎక్కువ భాగం కలగడం లేదు. మారిన కాలంలో మారుతున్న పద్ధతులతో వీధి ఆహార వ్యాపారం అభివృద్ధి చెందుతూ వస్తుంది. గతంలో చాలా కుటుంబాలు, వర్గాల ప్రజలు వీధులలో నిలబడి తినడం, ఆ బండ్ల పక్కన కొనుగోలు చేయడం కొంత నిశిద్ధంగా ఉండేది. ఇబ్బందికరంగా భావించే వారు. ముఖ్యంగా అమ్మాయిలు, ఆడవారు వీలైనంత వరకు బయటకు వచ్చేవారు కాదు. కాలక్రమంలో వచ్చిన మార్పులో చదువులు, ఉద్యోగాలంటూ వారు తప్పనిసరి పరిస్థితులలో కొత్త ప్రదేశాలకు వెళ్లడం వలన ఇప్పుడు బయట వీధి బండ్ల దగ్గర నిలబడి తినడానికి ఎవరూ సంకోచించడం లేదు.

## పెరిగిన ఉద్యోగ అవకాశాలు

ముందే చెప్పుకున్నట్లు ఆర్థిక సరళీకృత విధానాల ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగవడం ఆ క్రమంలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా వ్యాపించడం ద్వారా ఒక మోస్తరు పట్టణాలు, నగరాలు ప్రజల జీవన ఆర్థిక విధానంలో పెను మార్పులు సంభవించాయి. తద్వారా



పల్లెలను విడిచి యువత పెద్ద మొత్తంలో పట్టణాల్లో ఉపాధి అవకాశాలను వెతుక్కుంటూ వెళ్లడం వలన ప్రజల జీవితం ఒకింత బిజీ బిజీగా ఇంకా చెప్పాలంటే గజి బిజిగా మారిపోయింది. అలాగే గతంలోలా కాకుండా భార్యాభర్తలిద్దరూ సంపాదన కోసం పరుగులు పెట్టడం ప్రారంభమయింది. పగలంతా పనిచేయడం, అందులో పని ఒత్తిడి, ఆఫీసు నుండి లేట్‌గా రావడం, పొద్దు పోయాక నిద్ర పోవడం, ఆలస్యంగా నిద్ర లేవడం లాంటి చర్యల వలన వంటకు ప్రత్యేక సమయం కేటాయించలేని పరిస్థితుల్లో, బలవంతంగా ఏదో ఒకటి అని నెట్టివేయబడుతున్నారు. అలసిన శరీరాలతో ఇంటికి వచ్చే క్రమంలో ఏదో ఒక చిరు తిండి లేదంటే కర్రీ పాయింట్‌లో కర్రీస్ తీసుకోవడం.. ఇంకా ఆ శ్రమ కూడా ఎందుకని అనుకుంటే హాయిగా బయటే ఇంత తిని రావడం అనేది మామూలు అయింది. ఆ క్రమంలో ఎంతో మందికి ఉపాధి మార్గం అయింది.

## సోషల్ మీడియా ప్రభావం

పెరిగిపోతున్న సోషల్ మీడియా ప్రభావం కూడా వీధి వ్యాపారానికి ఆలంబనగా మారిందనడంలో అతిశయోక్తి లేదని చెప్పొచ్చు. యూట్యూబ్ కానీయండి, ఫేస్ బుక్ కానీయండి, ఇన్‌స్టాగ్రామ్ కానీయండి.. ఇలా ఏదో ఒక సోషల్ మీడియా ప్లాట్ఫారం మీద కొత్త కొత్త వంటకాలు, వాటి ప్రత్యేకతలు, అవి దొరికే ప్రదేశాలు, రేట్లు లాంటి అంశాలతో ఎన్నో వీడియోలు, షార్ట్స్ మనకు పుట్టగొడుగుల్లా కనిపిస్తుంటాయి. ఆ వీడియోలను చూస్తే చాలు ఆ పదార్థం ఎలాగైనా తినాలనే ఆలోచన మనల్ని కుదురుగా నిలబడనీయదు. ఈ రకంగా సోషల్ మీడియా వలన రాత్రికి రాత్రే ఫేమస్ అయినవాళ్లు ఈ మధ్యనే మనం చూస్తున్నాం. మొన్నీమధ్య హైదరాబాద్ తీగెల వంతెన వద్ద బాగా ప్రాచుర్యంలోకి వచ్చిన కుమారి ఆంటీ స్టోరీ గురించి అందరికీ తెలుసు. హైదరాబాద్ కేబుల్ బ్రిడ్జి వద్ద స్ట్రీట్ ఫుడ్ బిజినెస్ చేస్తూ జీవనం సాగిస్తున్న కుమారి ఆంటీ సోషల్ మీడియా పుణ్యమా అంటూ ఫేమస్ అయ్యింది. యూట్యూబ్ వీడియోలు, ఇన్‌స్టా రీల్స్‌తో కుమారి ఆంటీ వైరల్ అయ్యింది. దీంతో ఆమె ఫుడ్‌స్టాల్ వద్ద రద్దీ అమాంతం పెరిగింది. యూట్యూబ్ వీడియోస్‌తో కస్టమర్స్ కూడా బాగా పెరిగారు. ఆమె మాట్లాడిన 'రెండు లివర్లువెయ్యి రూపాయలు' అనే డైలాగ్ నెట్టింట వైరల్ అయ్యింది. ఇక యూట్యూబ్ ఛానల్స్ కుమారి ఆంటీ వీడియోస్ కోసం క్యూ కట్టారు. సోషల్ మీడియాలో ఫేమస్ అవ్వడంతో యువత కుమారి ఆంటీ ఫుడ్ స్టాల్‌కు పోటెత్తారు. ఆ పాపులారిటీనే ఆమెకు కష్టాలు తెచ్చిపెట్టాయి.

కుమారి ఆంటీ వద్ద భోజనానికి కష్టమర్లు పోటీ పడడంతో రద్దీ భారీగా పెరిగింది. దీంతో ఆ మార్గంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. దీంతో ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి, కుమారి ఆంటీపై కేసు నమోదు చేశారు. ఇలా రోడ్లపై భోజనం అమ్మడానికి వీల్లేదని షాపు మూసివేయాలని కోరారు. దీంతో కొద్దిసేపు పోలీసులు, కుమారి ఆంటీ మధ్య వాగ్వాదం జరిగింది. అక్కడ నుండి ఆమె షాప్‌ను ఖాళీ చేసేలా ప్రయత్నించడం, చివరకు అది రాజకీయ రంగు పులుముకుని అంతటితో సద్దుమణగడం, ఈ క్రమంలో అక్కడ రేట్లు విపరీతంగా పెంచారని వార్తలు రావడం అందరికీ తెలిసిందే. ఇలా ఎన్నో వంటకాల గురించి, రుచుల గురించి ఆ ప్రాంతంలో దొరికే ప్రత్యేక వంటల గురించి తరచూ మనం చూస్తూనే ఉన్నాం. కొందరు పాక శాస్త్ర ప్రవీణులు ఫలానా రకం పదార్థం చేయాలంటే ఏమేమి కావాలి, ఎలా చేయాలి, చివరకు ఎలా తినాలో కూడా వివరిస్తూ వీడియోలు పెట్టడం మనం చూస్తున్నాం. అలాంటివి చూస్తున్నప్పుడు ఒకసారి టేస్ట్ చేస్తే బాగుంటుంది అనే ఫీలింగ్ మనకు కలుగక మానదు. ఈ రకంగా కూడా వీధి ఆహార వ్యాపారం పుంజుకుంటూనే ఉంది. కొన్ని సార్లు అదీ ఒక రకంగా మంచిదే.

## ఖర్చు తక్కువ..

ఇక ఈ వీధి ఆహార వ్యాపారం ఇంతలా పెరిగిపోవడానికి మరొక కారణం రేట్లు తక్కువ ఉండడం. ఎక్కడో ఒకటీ రెండు చోట్ల తప్పించి చాలా వరకు సాధారణ హోటళ్లలో, రెస్టారెంట్లతో పోల్చుకుంటే ఇక్కడ రేట్లు దాదాపు సగానికి సగం తక్కువగా ఉండడం ఇక్కడి ప్రత్యేకత. మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి, చిన్న చిన్న అంగళ్లు, ఆటోడ్రైవర్లు, రిక్షా కార్మికులు, మహిళలు పట్టణానికి పనుల మీద వచ్చిన వారికి నిజంగా ఇవి పెద్ద వరం. నిర్వహణ వ్యయం తక్కువగా ఉండడం, దాదాపుగా తక్కువ పనివారితో భార్యా, భర్త, పిల్లలు, సోదరులు లాంటివారే తగిన మోతాదుతో నిర్ణీత సమయంలో డబ్బా లాంటిది, లేదా ఖాళీ ప్రదేశంలో లేదంటే రోడ్డు పక్కన పెట్టుకోవడం వల్ల పేపర్లలో లేకపోతే ఆకులలో పెట్టి ఇవ్వడం వల్ల శుభ్రం చేసే అవసరం లేకుండా, తక్కువ ఖర్చుతో వారి వ్యాపారం సాగుతుంది. పెద్ద పెద్ద హోటల్లోలా అధిక సంఖ్యలో పనివారు, వంటవారు, వడ్డించేవారు, శుభ్రపరిచేవారు, విలాస వంతమైన కుర్చీలు, బల్లలు, ఫ్యాన్లు, ఏసీలు అమర్చి ఆ బడ్జెట్‌కు సమానమైన రేట్లు పెట్టాల్సిన అవసరం వీరికి ఉండదు. ఈ కారణాల వల్ల తక్కువ రేట్లతో తక్కువ సమయంలో గిట్టుబాటు డబ్బులు మిగుల్చుకోగలుగుతున్నారు. అదే సమయంలో కష్టమర్లకు తక్కువ రేట్లకు ఆహారాన్ని అందివ్వగలుగుతున్నారు. దీనివల్ల సమయం ఆదా అవుతుంది. అంటే ఎప్పుడైనా మనకు చాలా ఆకలిగా అనిపిస్తే, గంటల తరబడి వేచి



ఉండడానికి ఎక్కువ సమయం లేకపోతే వీధి ఆహారం మాత్రమే సరైన వేదిక అనేది అర్థమవుతుంది. ఆ క్రమంలో వీధి వ్యాపారం నిత్య నూతనంగా సాగుతుంది.

## పూర్వపు ఆహారపు అలవాట్లపై దృష్టి పెట్టడం

అదే క్రమంలో కొంతమంది ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తున్న వారిని ఆకర్షించడానికి పూర్వపు ఆహార అలవాట్లను కూడా మనకు పరిచయం చేస్తున్నారు. అలాగే షుగర్ వ్యాధిగ్రస్తులు, బీపీ ఇంకా కొన్ని జబ్బులు ఉన్నవారు కూడా తినడానికి నూనె, మసాలాలు తక్కువగా వేస్తూ ప్రత్యేకంగా వండుతూ వారి మనసు దోచుకుటున్నారు. అలా చేయడం ద్వారా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే వారిని కూడా వారి వద్దకు రప్పించుకుంటున్నారు. దాంతో వారి వ్యాపారం కొత్త పుంతలు తొక్కుతోంది. పాత తరం ఆహారం అయిన కొర్రలు, అండుకొర్రలు, సామలు, ఊదలు, అరికెలు లాంటి ధాన్యాలను నిత్య ఆహారంగా వాడుతూ వాటితో కొత్త కొత్త వంటకాలు తయారు చేస్తున్నారు. ఈ ధాన్యాలను ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఈ ఆహారంతో తమ ఆరోగ్య జీవన శైలిని మార్చుకుంటున్నారు. ఇప్పటికే చాలా చోట్ల రాగి జావా, సంకటి, కొర్రల ఉప్మా, రాగిరొట్టెలు, జొన్న రొట్టెలు, జొన్న ఉప్మా లాంటివి ప్రత్యేకంగా తయారు చేసి వారి వ్యాపారాన్ని వృద్ధి చేసుకుంటున్నారు.

## సొంత ఉపాధి

ఎంత అభివృద్ధి చెందిన దేశమైనా అందరికీ ఉపాధి చూపించడం దుర్లభం. అదే వీధి వ్యాపారంలో అయితే పెట్టుబడి తక్కువ, సొంత తోపుడు బండి లేదంటే అద్దె బండ్లు తీసుకుని కొంత మొత్తంతో కావలసిన సరుకులు సామాగ్రి తీసుకుని ఆ రోజుకి వ్యాపారం ప్రారంభించవచ్చు. సర్వేల నివేదిక ప్రకారం దేశంలో ఈరోజు సగటున దాదాపు 18 శాతం మంది వీధి ఆహార వ్యాపారంలో మనుగడ సాగించగలుగుతున్నారు. ఇంకో ఐదు నుండి పది శాతం మంది వరకు వారి వద్ద ఉపాధి పొందగలుగుతున్నారు. దేశీయంగా వీధుల్లో విక్రయించే ఆహార వాటా శాతం 30 శాతానికి పైగానే ఉందట. దాదాపు కోటి మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి మరో కోటిన్నర మందికి పరోక్ష ఉపాధి ఈ రంగం కలిగిస్తుంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఈరోజు మనం ఏ పల్లెటూరి నుండి ఏ నగరం వాడలలో చూసినా పానీపూరి బండ్లు, సమోసా, నూడుల్స్, బజ్జీలు, బర్గర్లు, పిజ్జా షాప్, ఆలూ చిప్స్.. ఇలా ఏదో ఒకటి దర్శనమీయక మానదు. ఇవేకాక ఆహార పదార్థాలు మన కంటి ముందే చేస్తుంటారు. ఏది వేడిగా ఉంటే అది తీసుకోవచ్చు. ఎక్కువ మంది ఏది తింటుంటే అది ఆర్డర్ పెట్టేయవచ్చు. కొంతమేర శుచి శుభ్రత కూడా మన కళ్లెదుట కనబడుతూ

ఉంటుంది. స్ట్రీట్ ఫుడ్ తినడంలో గొప్పదనం ఏమిటంటే అది మన ముందు తయారు చేయబడుతుంది. ఒకవేళ మనం స్పైసీ ఫుడ్ తినడానికి ఇష్టపడకపోతే వెంటనే చెప్పి మసాలా దినుసులను తదనుగుణంగా మార్చవచ్చు. లేదా తగ్గించాలనుకుంటే దానికి తగ్గట్టుగా చేసుకోవచ్చు. నూనె లాంటిది కూడా తక్కువ కావాలంటే తక్కువ, ఎక్కువ కావాలంటే ఎక్కువ వేయించుకోవచ్చు. మన కళ్ల ముందు ఆహార తయారీని చూస్తున్నప్పుడు కొన్ని సార్లు చక్కటి అనుభూతికి లోను కావచ్చు. కొన్ని వంటకాలు ఎలా చేస్తారో గమనించి ఇంటి వద్ద మనమే మరొకసారి చేసుకోవచ్చు. అంతేకాక స్థానిక ప్రతిభను ప్రోత్సహించడానికి స్ట్రీట్ ఫుడ్ తినడం ఆర్థిక వ్యవస్థకు గొప్పది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం. ఇలాంటి అనేక కారణాల వల్ల వీధి ఆహార వ్యాపారం దిన దిన ప్రవర్ధమానమవుతూ ఉంది.



## అన్నీ అనుకూలాలేనా?

అంటే కొంచెం ఆలోచించక తప్పదు. ఈ మధ్య వీధి ఆహార వ్యాపార విషయంలో అనేక అనుమానాలు కలుగుతున్నాయి. కొద్దిమంది అధిక లాభాల కోసం నాణ్యత లేని పదార్థాలు, తక్కువ రేటు కలిగిన వస్తువులు వాడడం, అలాగే కొన్ని చోట్ల పరిశుభ్రం కొరవడడం లాంటివి తరచూ మనం వింటున్నాం, చూస్తున్నాం. పెద్ద పెద్ద హోటళ్లలో, రెస్టారెంట్లలో ఆహార భద్రతా ప్రమాణాలు పాటించడానికి అనేక రూల్స్ ఉన్నాయి. వారి బ్రాండ్ ఇమేజ్ నిలుపుకోవడం కోసం వారు రాజీ పడకుండా అవసరమైతే కొంత నష్టాన్ని అయినా భరించడానికి సిద్ధంగా ఉంటారు. పైపెచ్చు లోపల ఎలా ఉన్నప్పటికీ బయటకు మాత్రం అందంగా డెకరేట్ చేసి చక్కటి గాలి, వెలుతురు, శుభ్రమైన పనివారు.. ఇలా అనేక హంగులతో ఒక చక్కటి వాతావరణాన్ని కల్పిస్తారు. కానీ ఇక్కడ అలా కాదు, చాలావరకు అపరిశుభ్ర వాతావరణంలో, కల్తీ వస్తువులతో, నిండా చూరు బట్టి, కడిగీ కడగక, శుభ్రతకు తిలోదాకాలిచ్చి ప్రజల ఆరోగ్యాలతో ఆటాడుకుంటున్నారు. కొన్ని షాపులు మురికి కాలువల పక్కన, చెత్త కుప్పల పక్కన, ట్రాఫిక్‌లో సరైన ప్రమాణాలు పాటించకుండా, సరైన వసతులు కల్పించకుండా వచ్చిన కష్టమర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నా తప్పనిసరి పరిస్థితులలో వారిని భరించడం అనివార్యమైంది. ఇటువంటి వారిని ప్రశ్నించడానికి, నిలదీయడానికి, అధికారులు కూడా ముందుకు రావడం లేదు. అదే ఆలుసుగా కొంత మంది ప్రజలను బురిడీ కొట్టిస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఇక పెద్ద పెద్ద పట్టణాల్లో, నగరాల్లో అయితే ఈ సమస్య మరింత జటిలం అవుతుంది. కొన్ని చోట్ల ట్రాఫిక్ స్తంభించి గంటలకు గంటలు రోడ్ల మీద ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఏర్పడడం, ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్‌కు కూడా ఇబ్బందులు ఎదురు కావడం ఈ మధ్య మనం చూస్తూనే ఉన్నాం. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలను ఆక్రమిస్తూ చాలా సందర్భాలలో ట్రాఫిక్ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇలా రోడ్ల మీద ఇష్టానుసారంగా నిలబెట్టే తోపుడు బండ్ల వలన, వారి వ్యాపారం వలన అనేక చోట్ల ట్రాఫిక్ కష్టాలు మనం నిత్యం అనుభవిస్తూనే ఉన్నాం. వాటి పట్ల జాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటి వాటి మీద నిఘా పెట్టి వారిని చట్ట పరిధిలోకి తెచ్చి ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించాల్సిన అవసరం ప్రభుత్వానికి, సమాజానికి ఉంది. అలాగే ఇక్కడ కష్టమర్లకు ఎటువంటి బిల్లులు ఇవ్వడం కానీ ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఎటువంటి అదనపు ఆదాయం కానీ వచ్చే అవకాశం లేదు. వాటి మీద దృష్టి పెడితే వీధి ఆహార వ్యాపారం కూడా సమృద్ధిగా జరిపించవచ్చు. కొందరు ఈ వ్యాపారం పేరుతో మాదక ద్రవ్యాలు, గంజాయి లాంటివి అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నట్టు వార్తలు రావడం విచారకరం. ఇంకొందరు అసాంఘీక పనులకు, దొంగతనాలకు, క్రిమినల్ చర్యలకు అడ్డాగా ఈ వేదికలను ఉపయోగిస్తూ ఉన్నట్టు పోలీసుల విచారణలో తెలియడం దిగ్భ్రాంతి కలిగించే విషయం. ఇలాంటివారి వలన నిజాయితీగా పని చేసే చాలామందికి చెడ్డ పేరు రావడం బాధాకరం. ఇప్పటికైనా ఇటువంటి వారి విషయంలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



మొదట్లో బతకలేనివారు అలా బతుకు బండిని నడిపించుకోవడానికి వీధి వ్యాపారం బాటన పడితే ఈ రోజుల్లో అది ఒక బ్రహ్మాండమైన వ్యాపారం అయింది. ఇప్పుడిప్పుడే ప్రభుత్వం వీరి మీద దృష్టి పెడుతూ ఉంది. మున్సిపాలిటీలు, నగర పాలక సంస్థల్లో ప్రభుత్వం వీధి బండ్ల అమ్మకాలను గమనిస్తూ వారికి తోపుడు బండ్లను అద్దెకు ఇచ్చేటట్లు, వారు వ్యాపారం చేసేకూడళ్ల విలువను బట్టి వారి వద్ద కొంత మొత్తం వసూళ్లు ప్రారంభించినట్లు తెలుస్తోంది. అలాగే వారికి లైసెన్సులు ఇచ్చే క్రమంలో కూడా ఆలోచన చేస్తోంది. అసలే అప్పుల పాలైన మున్సిపాలిటీలకు, నగర సంస్థలకు ఇది ఒక అయాచిత వరంగా మారింది. వారి వద్ద కూడా చెత్త పన్ను వసూళ్లు కొన్ని చోట్ల వసూలు చేస్తున్నట్లు మనం పేపర్లలో చూస్తున్నాం. అంటే మిగతా పన్నులు కూడా ఏవో కొన్ని వసూళ్లు చేస్తున్నారని అర్థం అవుతోంది.

చివరగా.. పరిశుభ్రతను తీవ్రమైన సమస్యగా తీసుకోకపోవడం వల్ల చాలా మంది చిన్న వ్యాపారాల్లో విఫలమవుతున్నారు. కొద్దిగా జాగ్రత్తలు తీసుకుంటూ, శుభ్రమైన వాతావరణం కల్పిస్తూ, కొంచెం రేటు తక్కువ పెట్టి, మనస్ఫూర్తిగా పని చేస్తే వీధి వ్యాపారంలో అద్భుతాలు సృష్టించవచ్చు అని ఎంతో మంది నిజం చేస్తున్నారు... కొంత మంది చేసారు కూడా. ■

# 3డీతో ఆపరేషన్



**ఐఐటీ-మద్రాస్...ఆమధ్య అత్యాధునిక '3డీ ప్రింటింగ్' సాయంతో అతితక్కువ కాలంలోనే ఇళ్లని నిర్మించిన సంగతి వినే ఉంటారు. ఇప్పుడు అదే సాంకేతికతని ప్రమాదాల వల్లో, కేన్సర్ కారణంగానో ముఖాకృతిని కోల్పోయిన వాళ్ల కోసం ఉపయోగిస్తోంది ఆ సంస్థ. సాధారణంగా ఇటువంటి బాధితులకి ముఖంలోని కీలక ఎముకల్ని తీసేస్తుంటారు.**

వాటిని మళ్లీ కృత్రిమంగా అమర్చాలంటే కనీసం యాభై లక్షలదాకా ఖర్చవుతుండేది. ఐఐటీ సాంకేతికత పుణ్యమాని ఇప్పుడు ఆ ఖర్చు భారీగా తగ్గడమే కాదు.. పేదవాళ్లకి ఉచితంగానూ చికిత్స చేయగలుగుతున్నారు. ప్రమాదాలు, కేన్సర్, ఇతర కణితుల వల్లే కాదు.'బ్లాక్ ఫంగస్' వ్యాధి వల్ల కూడా కొందరికి ముఖంలోని కీలక భాగాల్ని తీసేయాల్సి వస్తుంది. 2021 కరోనా రెండో ఉద్ధృతి సమయంలో మనదేశంలో వేలాదిమందికి ఇలాంటి ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. చిరువ్యాపారిగా స్వయంకృషితో



ఎదిగిన కిషన్ ఆయన భార్య కరోనా బారినపడ్డారు. ఇద్దరికీ బ్లాక్ ఫంగస్ కూడా సోకింది. సమస్యని పసిగట్టకముందే ఆయన భార్య చనిపోయారు. కిషన్ పరిస్థితి కూడా విషమించడంతో వైద్యులు ఆయన ముఖంలో బ్లాక్‌ఫంగల్ సోకిన భాగాల్ని తొలగించారు. అలా ఎడమకన్ను, ముఖం మధ్యనున్న ఎముక (పైదవడ), కింద దవడ ఎముకలన్నీ తొలగించేశారు. దాంతో బతికిబయటపడ్డా మాట కోల్పోయారు. ద్రవాహారం తప్ప ఏమీ తీసుకోలేకపోయారు. అరవై ఏళ్లకే జీవచ్ఛవంలా మారిన ఆయనకి కొత్త జీవితాన్నివ్వాలనుకున్నారు ఆయన పిల్లలు. ఇలాంటివాళ్లకి 'ఫేషియల్ రీకన్‌స్ట్రక్షన్' ఆపరేషన్ చేస్తారని వాళ్లు విన్నారు. కానీ, మనదేశంలో దానికి కనీసం 30 లక్షల రూపాయలన్నా అవుతాయని తెలిసి నిరాశలో కూరుకు పోయారు.

ఐఐటీ-మద్రాస్ సాంకేతికత కిషన్ కుటుంబాన్ని ఆదుకుంది. 18 గంటల ఆపరేషన్ 'ఫేషియల్ రీకన్‌స్ట్రక్షన్' ఆపరేషన్‌లో పక్కటెముకలు, కంటి, కాళ్ల నుంచి చిన్నసైజులో ఎముకల్ని తీసి ముఖంలో పెడతారు. 'గ్రాఫ్టింగ్' పద్ధతిలో అవి ఎదిగేలా చూస్తారు. కొత్తగా పెట్టిన ఎముకకి అనుగుణంగా చుట్టుపక్కలున్న సున్నితమైన కండరాలనీ, నరాలనీ జాగ్రత్తగా అతికిస్తారు. ఈ 'మైక్రోవాస్క్యులర్ సర్జరీ'కి 18 గంటల సమయం పడుతుంది. ఇంతచేసీ ఆపరేషన్ జరిగిన రెండేళ్లకిగాని రోగులు ఆహారం తినలేరు, మాట్లాడలేరు. చెన్నైకి చెందిన డాక్టర్ కార్తిక్ బాలాజీ ఈ శస్త్రచికిత్సని సులువుగా మార్చడానికి గత పాతికేళ్లుగా వస్తున్నాడు. అందులో భాగంగానే గ్రాఫ్టింగ్ పద్ధతిలో ఎముకలు కాస్త ఎదిగాక వాటికి అదనంగా కృత్రిమ అవయవాలు (ఇంప్లాంట్స్) జతచేసే పద్ధతిని తెచ్చాడు. ఈ పద్ధతిలో పేషెంట్స్ కోలుకునే సమయం ఏడాదికి తగ్గింది. ఇలాంటి కృత్రిమ అవయవాలపై పరిశోధన, తయారీ కోసమే జోరియా-ఎక్స్ అనే స్టార్టప్‌ని ప్రారంభించాడు. కానీ ఆ పరికరాలని పూర్తిస్థాయిలో తయారు చేయలేక విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటుండేవాడు. దాంతో ఖర్చు కనీసం పాతిక లక్షల రూపాయలదాకా అయ్యేది. అయినాసరే, ఆ అవయవాలు రెడిమేడ్ డ్రెస్సుల్లాగా పేషెంట్ అవసరానికి కన్నా తక్కువో ఎక్కువో ఉండేవి. అందువల్ల ఆపరేషన్ సంక్లిష్టంగా మారేది. అలా కాకుండా అణువంత కూడా ఎక్కువ తక్కువలు లేకుండా, మనిషి ఆకారానికి తగ్గట్టుగా పూర్తి కచ్చితత్వంతో కృత్రిమ అవయవాల తయారీ కోసం అన్వేషిస్తుండేవాడు డాక్టర్ కార్తీక్. ఈ సమస్యని ఓసారి ఐఐటీ మద్రాసులోని మెటలర్జికల్ అండ్ మెటీరియల్ ఇంజినీరింగ్ నిపుణులతో చర్చించాడు. అప్పుడే వాళ్లు '3డీ ప్రింటర్'తో ఇది సాధ్యమని చెప్పారు. చెప్పడమే కాదు కొద్దిరోజుల్లోనే అలాంటి 3డీ ప్రింటర్‌ని తయారు చేయగలిగారు. దీంతో ఫేస్ రీకన్‌స్ట్రక్షన్ సర్జరీలో ఓ విప్లవమే చోటు చేసుకుంది. 18 గంటల ఆపరేషన్ సమయం కాస్తా రెండు గంటలకి తగ్గిపోయింది. కొత్త పలువరసతో చక్కగా నవ్వగలుగుతున్నారు. ఇప్పటిదాకా 450 మందికి ఈ శస్త్రచికిత్స చేశారు.

ఐఐటి మనరదాసు 3డీ ప్రింటర్‌తో ఒకప్పుడు పాతికలక్షలున్న కృత్రిమ అవయవాల ధర రూ.8 లక్షలకి తగ్గింది. అది కూడా నిరుపేదలకి భారమే కదా. ఈ నేపథ్యంలోనే ఐఐటీ- మద్రాసు జోరియా ఎక్స్ కలిపి -'రైట్ టు ఫేస్' అనే పథకాన్ని రూపొందించారు. నిరుపేదలకి ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తున్నారు. ■

ఈవారం కవిత్వం



# చిన్ని చిన్ని పాదాలు

చిన్ని చిన్ని పాదాలు మట్టిలో ఆడుకుంటున్నాయి
బురదను స్నోగా పూసుకుంటున్నాయి
దెబ్బలు తాకించుకుని రక్తం వచ్చినా
రానట్లే నవ్వులాట!
చిన్ని చిన్ని పాదాలకు నడవటం
పరుగెత్తటం కిందా మీద పడటమే దినచర్య
అలసట వొట్టి మాట!

చిన్న పాదాల జోలి అంతా అమ్మదే
చిన్ని పాదాలు అమ్మవి కాకున్నా
తుడవటం స్నానం చేయించటం
పాదాలను ముద్దు పెట్టుకోవడం
దెబ్బ తాకితే 'అబ్బా!' అనడం
ఇంత పసుపుపొడి మందు రాయడం
అంతా అమ్మకే ఆతురత!
చిన్ని పాదాలకేం పెద్ద పెద్ద పెద్దరికాల పోకడ నడక
పరుగెత్తే చిన్ని పాదాల
వెంట మనం
పరుగెత్తలేం
దమ్ము వచ్చి ఆగిపోతాం
ఓడిపోతాం.
చిన్ని చిన్ని పాదాలే
పెద్ద పెద్ద పాదాల కన్నా విన్.


**- కందాళై రాఘవాచార్య**

---

# అన్నీ తాత్కాలికమే..

మనిషీ... నీ జ్ఞాపకాల నెవరో
అమాంతంగా ఎత్తుకెళ్లారు
ఔను.. అన్నీ తాత్కాలికమే
ప్రతిదీ శాశ్వతమనుకోవడమే విషాదం
నీతో పుట్టి పెరిగిన వారెక్కడ?
నీతో కలిసి కలగలిసి నడచిన వారెక్కడ?
విధి వేటలో జీవితం ఆవిరి
మళ్లీ పుడతావో లేదో
ఉన్నప్పుడే గుండె దోసిట్లోకి
మనుషుల్ని చేదుకుంటే
నువ్వు లేనప్పుడూ.. వారి రూపంలో
నీ జ్ఞాపకాలు బతుకుతాయి.

**- డా॥ తిరునగరి శ్రీనివాస్**



# ఆకాశానికి నిచ్చెన!

ఏ ఉదయమూ మొదలూ కాదు
ఏ సాయంకాలమూ ఆఖరూ కాదు
పారే సెలయేరులో
ఓ ఉదయ కిరణం
తళుక్కున మెరిసి మాయమవుతుంది
నడి రేయి ఆ నదిలోనే
నిండు చంద్రుడు
జలకాలాడుతాడు
మలయ మారుతం
మందహాసంతో
జీవకోటిని ప్రేమతో పలకరిస్తుంది
ఏ పుట్టుకా చివరిదీ కాదు
ఏ చావూ మొదటిదీ కాదు
తల్లి బిడ్డకు పాలు తాపినట్టు
భూదేవి ఉప్పొంగిన ప్రేమతో
ప్రాణికోటికి ఫలాలిస్తుంది
హాయిగా జీవించమంటుంది
దురాశాపరుడైన మనిషి
విధ్వంసానికి ఒడిగడుతూ
ఆకాశానికి వేస్తున్నాడు నిచ్చెన.

**- పేరూరు బాలసుబ్రహ్మణ్యం**



# పుస్తక సమీక్ష

## ఎమ్.ఆర్.వి.'శివపురం కథలు'



అన్నపూర్ణా సమేత, కాశీవిశ్వేశ్వరస్వామికి ఈ కథల సంపుటి అంకితం చేసారు రచయిత. 'మానవతాదీపాలు' అంటూ పెనుమాక నాగేశ్వరరావు చక్కటి ముందుమాటను రాసారు. ఈ సంపుటిలో మొత్తం 15 కథలున్నాయి. గ్రామీణ మట్టివాసనలు ఈ కథల్లో ఆస్వాదించగలం. ధరించే తెల్లబట్టలలాగే వారివారి స్వచ్ఛమైన మనసుకు అద్దంగా వుంటాయని చెప్పిన మంచికథ. 'లైట్ అండ్ వైట్' కథ (పేజి.33) ఈ కథలో ఎలిమెంటరీ స్కూల్ టీచర్, ఆర్.యం.సి.డాక్టర్, బట్టలకొట్టు ఓనర్ దాంపడులపై సాగుతుంది. డాక్టర్ చదివిన కావేరి విదేశాలకు వెళ్లకుండా ఈ దేశసైన్యానికి వైద్యసేవలు అందించాలనే గొప్ప నిర్ణయం తీసుకుంటుంది. చక్కటి ముగింపుతో గల మంచి కథ 'జనని భారతి' జ్ఞాపకాలు-కాలాలు దూరమైన సజీవంగా వుంటాయి. అవీ కుటుంబ జీవనంలో మరీ ఎక్కువ. స్నాతకంలో ఇచ్చిన గొడుగుకు అద్భుతంగా డెకరేషన్ చేస్తుంది ముకుందరావు మరదలు. చాలా రోజుల తర్వాత పెళ్లిరోజు ఎండలో గుడికి భార్య సత్యభామతో పెళ్లిలో స్నాతకంలో ఇచ్చిన గొడుకుతో బయలుదేరతాడు. సునిశిత హాస్యం మేళవించి చెప్పిన కథ 'ముత్యాల గొడుగు'. స్వయం కృషి, ఫోటో మల్లెపూలు ఘొల్లుమన్నవి, గౌరమ్మ అరుగులాంటి కథలు పాఠకుల్ని చదివిస్తాయి, ఆలోచింపచేస్తాయి. పల్లె జీవనం తెలుగుతనం ఒడిసిపట్టుకున్న కథలు ఇవి. రచయిత అభినందనీయులు.

**(శివపురం కథలు, రచన: ఎమ్.ఆర్.వి.సత్యనారాయణమూర్తి, వెల: రూ 120, ప్రతులకు: ఎమ్.రాజేశ్వరి, 14-73/6, జెవిఆర్ రావునగర్, పెనుగొండ, ప.గో.జిల్లా)**

**- తంగిరాల చక్రవర్తి**

## భార్యాభర్తల అనుబంధం

సాంప్రదాయ వాదులు తమ భర్తలను పేరుతో పిలవకుండా 'ఏమండీ' అని సంబోధిస్తారు. మేజర్ పరచ ప్రభాత్‌కుమార్ భార్య కమల. అలియాస్ మాలాకుమార్. తెలుగుపై ఎనలేని ప్రేమతో పెళ్ళయ్యాక కూడా, రాష్ట్రానికి దూరంగా ఉంటూ పోస్టుగ్రాడ్యుయేట్ అయ్యారు. అంతర్జాల పత్రికలో రాస్తూ, యూట్యూబ్, 'ప్రభాత కమలం' అన్న పేరుతో కథలు సమీక్షలు చెబుతుంటారు. ప్రస్తుత కథాసంపుటిలో 25 కథలున్నాయి. వీటిని కథలు అనటం కంటే 'ప్రేమైక దాంపత్య జీవిత ప్రతిఫలాలు' అనటం సబబు.



ఆసక్తికరంగా సాగే ఈ కథలన్నింటా ఆలుమగల మధ్య దైనందితానుభవాలు, పరస్పరం కనబరిచే ప్రేమ, ఆరాధన, అలకలు, అనురాగాలు, ఆరాటాలు కనిపిస్తాయి. పెళ్లయిన కొత్తలో హానీమూన్‌గా మొదలైన మద్రాసు అనుభవాలు (ప్రభాత కమలం) వంటి ప్రహస్యం (గాజర్‌హల్వా) కందిపప్పు ఎలా ఉంటుంది (కందిపప్పు కావాలా బాబూ!) అర్థరాత్రి ఏమండీగారి దగ్గరి నుండి టెలిగ్రాం వస్తే కలిగిన వణుకు (మబ్బుల పల్లకి), మిలిటరీ జీవితం, బ్యూటీపార్లర్ నడపటం, కారులో గుజరాత్ ప్రయాణం (ఎంతెంత దూరం), చివరకు ఆయన చితాభస్మాన్ని కాశీలోని గంగలో కలపటం (అందమైన అద్భుతమైన గతమా)తో కథలను ముగించారు. కలకాలం నిలిచే కథలు అనలేం కాని చదువుతున్నంత సేపూ వెంటలాక్కునిపోతాయి.

**(ఏమండీ!' కథలు, రచన: మాలాకుమార్, వెల: రూ 150, ప్రతులకు: అన్ని ప్రముఖ బుక్‌హౌస్‌లు)**

**- కూర చిదంబరం**

## లక్ష్మీ రాఘవ-కథా సంపుటి

డా॥లక్ష్మీరాఘవ, ఏడవ కథా సంపుటి 'సాధన'లో 27 కథలు కాలానుగుణంగా మారుతున్న పరిస్థితులలో సమాజంలో, కుటుంబాలలోని వాస్తవ కథనాలకు అద్దం పడుతున్నాయి. వర్ణనలు, అనవసర వివరణలతో ఊహాలలోకంలో విహరింపచేయకుండా, రచయిత్రి మనసులో గుర్తుండిపోయే హృద్యమైన మంచి కథలను అందించారు. జీవితంలో ఆత్మస్థైర్యంతో విజయం సాధించటమే కాకుండా, 'సాధన' తప్పుడు పనికి తల ఒగ్గని పెద్దమనిషిని గౌరవించడం, కథకు ముగింపు కావడం ప్రశంసనీయంగా వుంది. ఆధునిక జీవనశైలిలో సహనం, నవ్యత, నైతిక విలువలు, కొనమెరుపులు, సమస్యల పరిష్కారాలు, కుటుంబంలో ప్రేమానుబంధాలను ఇతివృత్తాలుగా రచయిత్రి కథలుగా తీర్చిదిద్దారు. 'మస్తాను' కథలో అవయవదానం, 'సీత' కథలో పల్లెలలో కంప్యూటర్‌లు, 'ఉంగరం, 'కాపరి'వంటి కథలు ఆసక్తికరంగా చదివింపచేస్తున్నాయి. భార్యాభర్తలలో సామరస్యం, మూగజీవంతో అనుబంధం 'రామయ్యబంటు', తల్లిదండ్రులు, పెద్దలతో ప్రేమానురాగాలు కథారూపాలుగా డా॥లక్ష్మీరాఘవ వైవిధ్యభరితమైన సమాహారంగా సంపుటిని ఆవిష్కరింపచేసారు.



**(సాధన, రచన: డా॥లక్ష్మీరాఘవ, వెల: రూ 150, ప్రతులకు: ఇ.నం.3-99, అప్పుగారివీధి, కుర్బలకోట, చిత్తూరు జిల్లా)**

**- యర్రమిల్లి**

# మేధో విప్లవం



**కృత్రిమ మేధ..** కృత్రిమ మేధ.. కృత్రిమ మేధ..శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎక్కడ చూసినా ఈ పేరే మార్మోగుతోంది. ఛాట్‌జీపీటీ, జెమినీ వంటి ఛాట్‌బాట్లు..మిడ్‌జర్నీ, డాల్-3 వంటి జనరేటివ్ ఏఐ టూల్స్..సోరా వంటి వీడియో జనరేటర్లు సృష్టిస్తున్న సంచలనం అంతాఇంతా కాదు. పదాల ఆదేశాలతోనే పనులను చేసిపెడుతూ మనం చేయాల్సిన పనులను సులభం చేస్తూ..చేదోడు వాదోడుగా నిలుస్తున్నాయి. ముమ్ముందు ఇవి పెను విప్లవాలకు శ్రీకారం చుట్టే అవకాశమూ ఉంది. ఇలాంటి జనరేటివ్ ఏఐ టూల్స్‌ను నడిపించేది..వీటన్నింటిన్నింటికీ గుండెకాయ ఏంటో తెలుసా? ఎల్ఎల్ఎం గానీ పిలుచుకునే లార్జ్ లాంగ్వేంజ్ మోడల్.

## ఎల్ఎల్ఎం కథేంటి?

ఓపెన్ ఏఐ సంస్థ సంచలనాత్మక ఛాట్‌జీపీటీని ఆవిష్కరించి నప్పటి నుంచీ అంతటా కృత్రిమ మేధ గురించే చర్చ. ఇళ్లలో, బడుల్లో, ఆఫీసుల్లో, పరిశ్రమల్లో అందరూ దీని గురించే మాట్లాడుకోవటం. కంప్యూటర్లను ఆవిష్కరించిన కొత్తలో అవి కేవలం పరికరాలే. ప్రోగ్రామ్‌లు ఇచ్చే సూచనలను పాటించటం, మనుషులతో మాట్లాడటమూ అలవరచుకుంటున్నాయి. అంతేకాదు..మనుషులకు మాత్రమే సాధ్యమైన సృజనాత్మక, మేధో పరమైన పనులెన్నింటినో చిటికెలో చేసేస్తున్నాయి. అంతా జనరేటివ్ ఏఐ మహత్తు. రాతలో తర్వాత వచ్చే పదం లేదా వాక్యాన్ని అంచనా వేయటమంటే మాటలు కాదు. దీనికి ఎంతో 'తెలివి' అవసరం. ఇక్కడే ఎల్ఎల్ఎంలు జనరేటివ్ ఏఐ మోడళ్లకు తోడ్పడుతున్నాయి. గుర్తించాల్సిన విషయం ఏంటంటే జనరేటివ్ ఏఐ టూల్స్ అన్నీ ఎల్ఎల్ఎంలతో రూపొందినవి కావు. కానీ ఎల్ఎల్ఎంలన్నీ జనరేటివ్ ఏఐ రూపాలే. ఇది రోజురోజుకీ విస్తరిస్తున్న ఒకరకం కృత్రిమ మేధ. అందువల్ల చాట్‌జీపీటీల సామర్థ్యం వెనకున్న రహస్యాన్ని అర్థం చేసుకోవాలంటే ఎల్ఎల్ఎంలను అవగతం చేసుకోవాల్సి ఉంటుంది.

## ఎల్ఎల్ఎం అంటే?

ఒక్కమాటలో చెప్పుకోవాలంటే భారీ భాషా సూత్రాలు. ఆయా పనులు నిర్వర్తించేలా వీటికి ముందుగా శిక్షణ ఇవ్వచ్చు. అనంతరం మెరుగుపరచనూ వచ్చు. టెక్స్‌ను వర్గీకరించటం, ప్రశ్నకు సమాధానం ఇవ్వటం..అలాగే టెక్స్ట్‌ను సృష్టించటం, డాక్యుమెంట్ల సారాంశాన్ని గుదిగుచ్చి అందించటం వంటి ఎన్నో పనులకు ఉపయోగపడతాయి. ఆర్థికం, వినోదం వంటి పలు రంగాల్లో ఎదురయ్యే సమస్యలనూ పరిష్కరించగలవు. ఎల్ఎల్ఎంను ప్రధానంగా మూడు భాగాలుగా విభజించొచ్చు. ఒకటి లార్జ్. పేరుకు తగ్గట్టుగానే దీనికి పెద్దమొత్తం డేటాతో శిక్షణ ఇస్తారు. రెండు హైపర్ పారామీటర్స్ సంఖ్య. ఇది మెషిన్ లెర్నింగ్‌కు తోడ్పడే సాధనం. మోడళ్లతో మెషిన్‌కు శిక్షణ ఇచ్చేటప్పుడు ఆయా అంశాలను నేర్చుకోవటానికి, గుర్తుంచుకోవటానికి ఈ హైపర్‌పారామీటర్స్ తప్పనిసరి. ఎల్ఎల్ఎంలో మరో ముఖ్యమైన విషయం వివిధ అవసరాలకుఉపయోగపడటం (జనరల్ పర్పస్). అంటే తరచూ ఎదురయ్యే సమస్యలను పరిష్కరించే సామర్థ్యం కలిగుండటం. ఇది నిర్దేశిత పనులు, పరిమిత వనరులతో సంబంధం లేకుండా మనుషులు మాట్లాడే, అర్థం చేసుకునే భాషా సారూప్యతతో పనిచేస్తుంది. మొత్తమ్మీద ఎల్ఎల్ఎం సూపర్ కంప్యూటర్ ప్రోగ్రామ్ వంటిదని అనుకోవచ్చు. ఇది మనిషిలా టెక్స్ట్‌ను సృష్టించగలదు, క్రోడీకరించగలదు. ప్యాటర్న్‌లు, స్ట్రక్చర్లు, భాషా సంబంధాలతో కూడిన భారీ డేటా సెట్స్‌తో శిక్షణ తీసుకొని, కంప్యూటర్లకు మనం మాట్లాడే మాటలను అర్థం చేసుకునేలానే కాకుండా, వాటిని సృష్టించే సామర్థ్యాలనూ కట్టబెట్టటం దీని ప్రత్యేకత.

## ఎన్నెన్నో రకాలు

ఎల్ఎల్ఎంలు రకరకాలు, చేసి పెట్టే పనులను బట్టి వీటిని వివిధ రకాలుగా వర్గీకరించొచ్చు. ఆటోరిగ్రెసివ్ మోడల్‌కు జీపీటీ-3 మంచి ఉదాహరణ. ఇది ముందరి పదాల క్రమం ఆధారంగా తర్వాత వచ్చే పదాన్ని ఊహిస్తుంది. భాష వర్గీకరణకు తోడ్పడే న్యూరల్ నెట్‌వర్క్ నిర్మాణంతో కూడినవేమో ట్రాన్స్‌ఫార్మర్ బేస్డ్ మోడళ్లు. ఇటీవల గూగుల్ పరిచయం చేసిన జెమినీ (ఒకప్పటి బార్డ్) దీనికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

ఇక ఎన్‌లోడర్-డీకోడర్ మోడళ్లేమో..ఇన్‌పుట్ టెక్ట్స్ సూచనను ఎన్‌కోడ్ చేసి, దాన్ని మరో భాష లేదా ఫార్మాట్‌లోకి డీకోడ్ చేస్తాయి. శిక్షణ కోసం వాడే డేటాను బట్టి-ఎల్ఎన్ఎంలను మరో మూడురకాలుగా విభజించొచ్చు. శిక్షణకు సిద్ధంగా ఉన్నవి (ప్రిట్రెయిన్డ్), మెరుగు పరచినవి (ఫైన-ట్యూన్డ్), బహుభాషలకు సంబంధించినవి (మల్టీలింగ్వల్). ఈ మోడళ్ల పలు భాషల్లోని అక్షరాలను అర్థం చేసుకోగలవు, సృష్టించగలవు. వీటికి మరింత పెద్దమొత్తంలో గణన వనరులు అవసరం. ఇవి ఇంకాస్త ఎక్కువ నైపుణ్యాన్నీ ప్రదర్శిస్తాయి. అందుబాటులో ఉండటాన్ని బట్టి-ఓపెన్ సోర్స్, క్లోజ్డ్ సోర్స్‌గానూ ఎల్ఎల్ఎం లను వర్గీకరించుకోవచ్చు. కొన్ని ఉచితంగా అందుబాటులో ఉంటే కొన్ని ఆయా సంస్థల ఆధీనంలో ఉంటాయి. ఎల్ఎల్ఏఎంఏ2, బ్లూమ్,గూగుల్‌బెర్ట్, ఫాల్కన్ 180బి, ఓపీటీ-175 వంటివన్నీ ఓపెన్ సోర్స్ ఎల్ఎల్ఎంలు. క్లౌడ్2, బార్డ, జీపీటీ-4 వంటివి సంస్థల అధీనంలో ఉండే ఎల్ఎల్ఎంలు.

## ఎలా పనిచేస్తాయి?

ఎల్ఎల్ఎంలు ఎలా పనిచేస్తాయి? ఇవి మనిషి మెదడులా ఎలా ఆలోచిస్తాయి? ఎవరికైనా ఆసక్తి కలిగించే ప్రశ్నలివి. అసలు ఒక పరికరం లేదా మెషిన్ మనిషిలా ఆలోచించటమేంటి? అని చాలామంది విస్తుపోతుంటారు కూడా. ఎల్ఎల్ఎంల పనితీరును విశ్లేషిస్తే నిజంగానే ఆశ్చర్యం కలుగుతుంది. వీటిల్లో నిక్షిప్తమైన ముఖ్యమైన టెక్నిక్ 'డీప్ లెర్నింగ్', ఇది కృత్రిమ నాడీ అనుసంధానాల శిక్షణతో ముడిపడి ఉంటుంది. కృత్రిమ నానీ అనుసంధానాలనేవి గణిత నమూనాలు. వీటికి స్ఫూర్తి మనిషి మెదడు నిర్మాణాలు, పనులే. ఈ న్యూరల్ నెట్‌వర్క్‌లు వాక్యంలో ముందరి పదాల ఆధారంగా తర్వాత వచ్చే పదాలు లేదా వాక్య స్వరూపాన్ని అంచనా వేస్తాయి. ఇందుకు గణిత సూత్రాల మీద ఆధారపడతాయి. ఉదాహరణకు ఒకటి, ఒకటి కలిపితే రెండు అవుతుంది కదా. ఇదే పద్ధతిలో ఆయా వాక్యాల స్వరూపాలను, పదాల మధ్య సంబంధాన్ని అర్థం చేసుకుంటాయి. ఇంటర్నెట్‌లో ఏదైనా సెర్చ్ చేస్తున్నప్పుడో, మెయిల్ రాస్తున్నప్పుడో తర్వాత వచ్చే పదాలు, వాక్యాల సిఫారసులు గమనించే ఉంటారు. ఇదీ ఎల్ఎల్ఎం సామర్థ్యానికీ ఉదాహరణే. శిక్షణ కోసం ఉపయోగించిన డేటాలోని పదాల మధ్య సంబంధాలు, తీరుతెన్నులను ఇది విశ్లేషిస్తుంది. సునిశిత శిక్షణ ఇస్తే చాలు. ప్రాంప్ట్‌ల ఆధారంగా తర్వాత వచ్చే పదాలు, పదాల వరుసను అంచనా వేస్తాయి. ఒకరకంగా పిల్లలు మాటలను నేర్చుకుంటున్నట్టుగానే ఎల్ఎల్ఎం కూడా నేర్చుకుంటుందన్నమాట. ఇమేజ్ జనరేటర్లయితే ప్రాంప్ట్‌ల ఆధారంగా ఆయా చిత్రాలనూ ఊహించి, ఒక రూపాన్ని ముందుంచుతాయి. ఒకవేళ ఆయా రేఖలు తప్పయితే అనంతరం సరిదిద్దుకొని, మెరుగవుతాయి.



## ఎలా ఉపయోగపడతాయి?

ఎల్ఎల్ఎంలు వివిధ రంగాల్లో పలు రకాలుగా ఉపయోగపడతాయి. ఇవి టెక్ట్స్‌ను సృష్టించగలవు. కథల దగ్గరి నుంచి కథనాల వరకూ కవిత్వం దగ్గరి నుంచి పాటల వరకూ మనుషుల మాదిరి కంటెంట్‌ను పుట్టించగలవు. సిరి వంటి వర్చువల్ అసిస్టెంట్‌గా మన మాటలకు స్పందించగలవు. మాటలకు అనుగుణంగా పనులు చేసిపెట్టగలవు. ఎంత ఎక్కువ డేటాతో శిక్షణ ఇస్తే ఇవి అంత గొప్పగా భాషా నైపుణ్యాన్ని సాధిస్తాయి. సెంటిమెంట్ విశ్లేషణ, భాష అనువాదం, టెక్ట్స్ సంక్షిప్తీకరణ వంటి పనులను ఇట్టే చేయగలవు. సంభాషణపరం గానూ యూజర్లు వేసే ప్రశ్నలకు సమాధానం ఇవ్వగలవు.

## వైవిధ్యమే పెద్ద ప్రయోజనం

ఎల్ఎల్ఎంల అతిపెద్ద ప్రయోజనం వీటి వైవిధ్యమే. ఒక్క మోడల్‌తోనే వేర్వేరు పనులు చేసిపెట్టగలవు. ఎంత ఎక్కువ డేటాతో శిక్షణ ఇస్తే ఇవి అంత గొప్పగా భాషా నైపుణ్యాన్ని సాధిస్తాయి. సెంటిమెంట్ విశ్లేషణ, భాష అనువాదం, టెక్ట్స్ సంక్షిప్తీకరణ వంటి పనులను ఇట్టే చేయగలవు. సంభాషణపరం గానూ యూజర్లు వేసే ప్రశ్నలకు సమాధానం ఇవ్వగలవు. కంటెంట్‌ను క్రియేట్ చేయటంలోనూ కీలకపాత్ర పోషిస్తాయి. మార్కెటింగ్ వ్యూహాలు, ఆయా వ్యక్తుల ఇష్టాయిష్టాలను బట్టి వస్తువులను సిఫారసు చేయటం, ప్రేక్షకుల అభిరుచుల మేరకు కంటెంట్‌ను విడదీయటం (యూట్యూబ్‌లో తర్వాత వీడియోను చూటం) వంటి పనులను చేసిపెడతాయి.

ఎల్ఎల్ఎంల అతిపెద్ద ప్రయోజనం వీటి వైవిధ్యమే. ఒక్క మోడల్‌తోనే వేర్వేరు పనులు చేయించొచ్చు. భారీ డేటాతో శిక్షణ తీసుకోవటం వల్ల ఉద్దేశించిన పనులకే కాకుం డా తర్వాత పలురకాల పనులకూ ఉపయోగపడేలా మలచుకోవచ్చు. నిరంతరం సామర్థ్యాన్ని మెరుగుపరచు కునేలా ఉండటం మరో ప్రత్యేకత. వీటికి డేటా, పారామీటర్స్‌ను అందించిన కొద్దీ నైపుణ్యాన్ని సంతరించు కుంటాయి. ఎల్ఎల్ఎంలతో కూడిన జనరేటివ్ ఏఐ ముమ్మందు మరింతగా విస్త రించే అవకాశముంది. రోజువారీ పనులను సులభతరం చేయ నుంది. ఇప్పటికే దీని ఫలితాలను చవి చూస్తున్నాం కూడా.

- రాతప్రతులను, మాటలను ఒక భాష నుంచి మరో భాషలోకి అనువదించటం తేలిక కానుంది. గూగుల్ ట్రాన్స్‌లేట్ వంటి సాధనాలు ఇప్పటికే దీన్ని సుసాధ్యం చేస్తున్నాయి. ఛాట్‌బాట్‌లోకి టెక్ట్స్‌ను ఎంటర్ చేసి, అనువాదం చేయమని ఆదేశిస్తే చాలు. ఇతర భాషల అక్షర రూపంలోకి మార్చేస్తాయి. అప్పటికప్పుడు మాట్లాడుతున్న మాటలను ఒక భాష నుంచి మరో భాషలోకి అనువదించటం తేలిక కానుంది. గూగుల్ ట్రాన్స్‌లేట్ వంటి సాధనాలు ఇప్పటికే దీన్ని సుసాధ్యం చేస్తున్నాయి.

ఇది మాల్వేర్ విశ్లేషణ చేస్తుంది. గూగుల్ వైరస్ టోటల్ కోడ్ ఇన్‌సైట్ దీని ఆధారంగానే ఫైళ్లను స్కాన్ చేసి మాల్వేర్ ఉందో, లేదో తెలియజేస్తుంది. ఇలాంటి ఎల్ఎల్ఎంలు భారీ డేటాతో శిక్షణ తీసుకుంటుటాయి కాబట్టి మొత్తం నెట్‌వర్క్‌నూ తేలికగా జల్లెడ పట్టగలవు. సైబర్ దాడులనూ గుర్తించి, అప్రమత్తం చేయగలవు. ❑






కథ

# బోనులో సింహం

అడవిలో సింహానికి ఆకలి వేసినపుడు అందమైన కుందేలు, జింక, కంచరగాడిద వంటి సాధు జంతువులను చంపి తింటుండేది. ఆ క్రూర సింహాన్ని చెట్టుపైనున్న రామచిలుక గమనిస్తూ ఉండేది. దీని వేటను ఏవిధంగానైనా మాన్పించి సాధుజంతువులను రక్షించుకోవాలని అనుకునేది. ఇలా ఉండగా ఒకసారి రామచిలుక అడవి పక్కనున్న గ్రామానికి వెళ్లింది. అక్కడ ఆవులు, గేదలు వంటి సాధుజంతువులు హాయిగా గడ్డిమేస్తూ ఆనందంగా ఉన్నాయి. మరో రోజు రామచిలుక ఆ గ్రామానికి వెళ్లేసరికి ఓ పులిని కాఖీ దుస్తులలో ఉన్న కొంతమంది చాకచక్యంగా పట్టి తాము తెచ్చిన బోనులో బంధించారు. అది చూసి రామచిలుక ఆశ్చర్యపోయింది.

అలా ఎందుకు చేసారంటే పులి ఓ రైతు వద్ద ఉన్న ఆవు దూడ పైకి దూకి దానికి గాయాలు చేసింది. అది ఎంతో బాధతో అరిచింది. ఇది గమనించిన రైతు తన మనుషుల సహాయంతో దానిని తరిమివేసి వెంటనే అటవీశాఖ వారికి పులిని గురించి తెలియచేసారు. వారు అలా బంధించిన పులిని పట్టణంలో జంతు ప్రదర్శనశాలలో ఉంచి దానికి తిండి పెడుతూ రోగాలు రాకుండా జంతుప్రదర్శనశాల అధికారులు చూసుకుంటున్నారు.



రెండురోజుల్లో రామచిలుక ఇవన్నీ గమనించింది. ఇప్పుడు ఆ సింహాన్ని అటవీశాఖ అధికారులకు పట్టిస్తే అడవిలో జంతువులు రక్షించబడుతాయి. సింహం వేటాడకుండా దానికి ఆహారం లభిస్తుంది. రెండు విధాల లాభాన్ని రామచిలుక ఆలోచించింది. ఒకరోజు సింహం నీరసంగా నేలమీద పడుకుంది. దాని కళ్లలో నీరసం కొట్టొచ్చినట్లు కనబడుతోంది. దానిని ఆవిధంగా చూసిన రామచిలుక బుర్రలో చటుక్కున ఒక ఆలోచన మెరిసింది. చెట్టు పైనుండి 'సింహం మామ ఎందుకు నీరసంగా పడుకున్నావు' అడిగింది రామచిలుక.

'ఏం చెప్పను చిలుక అల్లుడూ పొద్దున నుండి నాకు ఏ జంతువు కనబడలేదు. నాకు తిండిలేదు అందుకే నీరసం' అని బలహీనంగా చెప్పింది.

'నీవేం బాధపడకు ఈ అడవికి ఉత్తరాన నీవు చెట్లమధ్యన కాపు కాస్తే ఊరిలో నుండి అప్పుడప్పుడు మేకలు, గొర్రెలు, గాడిదలు, కుక్కలు వస్తుంటాయి. నీవు వాటిని తిని ఆకలి తీర్చుకోవచ్చు' అని చెప్పింది రామచిలుక.

'మంచిది ప్రయత్నించి చూస్తాను' అని అడవి కాసిన ఉత్తరదిక్కుకి వెళ్లి ఒక పొదలో నక్కింది. అప్పుడే అటు ఒక గాడిద వచ్చింది. వెంటనే సింహం ఎగిరి దాని మీదపడి గొంతును తన నోటితో పట్టుకుంది. గాడిద బాధతో భయంకరంగా ఓండ్ర పెట్టింది. అప్పుడు అక్కడికి వచ్చిన దాని యజమాని సింహాన్ని చూసి భయంతో కేకలు పెట్టాడు. అక్కడికి కొద్దిదూరంలో ఉన్న కొందరు కర్రలు తీసుకొచ్చి సింహాన్ని బెదిరించారు. ఈ లోపల కొందరు వేగంగా వెళ్లి అటవీశాఖ అధికారులకి సింహాన్ని గురించి చెప్పారు. వారు లారీలో ఓ పెద్దబోను తెచ్చి అడవిని అక్కడ గాలించి చాకచక్యంగా సింహాన్ని పట్టుకుని బోనులో బంధించారు. ఆవిధంగా సింహం బెడద అడవిలోని జంతువులకు తప్పింది. సింహానికి అటవీశాఖ అధికారులు మంచి మాంసం పెట్టి దాని ఆరోగ్యం కూడా కాపాడసాగారు. హమ్మయ్య రామచిలుక ఉపాయం వల్ల అడవిలో జంతువులు రక్షించబడ్డాయి. సింహం ఆకలి కూడా తీరిపోయింది.

– కంచనపల్లి వేంకట కృష్ణారావు





## బాలగేయం

### హాలం-కలం



హాలం దున్నే రైతన్న
కలం పట్టి రాయన్న
అలుకు మొలకలను
అక్షరాలుగా మార్చన్న
పొలం బడిలో రాజోలె
అక్షర సేద్యం చేయన్న
కష్టనష్టాలు ఎదురైనా
వెన్ను చూపకు ఓ అన్న
ఆరుగాలం పంట కోసం
అహోరాత్రులు చదువన్న
మధుర పద్మాల
పొలంలో
మణిదీపమై వెలుగన్న
రామసక్కని గాలిపటమై
రాజోలె జగతిపై
ఎగురన్న

– దుర్గమ్ భైతి



## హలో ఫ్రెండ్...

**చిన్నారుల ప్రశ్నలకు**

వార్త సిఎండి, మేనేజింగ్ ఎడిటర్

## గిరీష్ అంకుల్ సమాధానాలు

**-పి.వాసంతి,** కాకినాడ

ప్రశ్న: గిరీష్ సంఘీ అంకుల్ గారికి నమస్తే. రాత్రివేళల్లో రేడియో ప్రసారాలు బాగా స్పష్టంగా వినిపిస్తాయి..కారణమేంటి?

**జవాబు: వాసంతి!** రేడియో కేంద్రం నుంచి ఆయా కార్యక్రమాలను రేడియో సంకేతాల ద్వారా విడుదల చేస్తారు. ఈ సంకేతాలు ఆకాశం వైపు పయనించినప్పుడు అక్కడి 'అయనోస్ఫియర్' (ఒక ఆవరణం)ను ఎదుర్కోవలసి ఉంటుంది. తద్వారా రేడియో సంకేతాలు వెనుదిరిగి భూమి మీదకు ప్రసరిస్తాయి. ఈ క్రియను 'పరావర్తనం' అంటారు. ఈ ప్రక్రియ పగటి వేళకు, రాత్రివేళకు వ్యత్యాసం కలిగి వుంటుంది. రాత్రి వేళల్లోనే పరావర్తనం నిఖార్సుగా ఉంటుంది. వెనుదిరిగిన రేడియో సంకేతాలు స్పష్టంగా, నాణ్యతతో భూమి మీదకు చేరతాయి. ఈ పరిణామం అయనోస్ఫియర్ వలన ఏర్పడుతుంది. పగటివేళ ఎండ పెరిగినకొద్ది అయనోస్ఫియర్ రేడియో సంకేతాలను లోబరుచుకోవడంతో భూమి మీదకు చేరేవి బలహీనంగా ఉంటాయి. దీని అర్థం ఎలక్ట్రాన్‌ల గాఢత పెరిగి మరొక పొర ఏర్పడడమే.

**-ఎస్.ప్రభాకర్,** హైదరాబాద్

**ప్రశ్న: గిరీష్ సంఘీ అంకుల్ గారికి నమస్తే. వేలిముద్రలు ఎందుకు ఉంటాయి?**

**జవాబు: ప్రభాకర్!** వేలిగుర్తులు రూపొందే ప్రక్రియ రక్తనాళాల పెరుగుదలను పోలి వుంటుంది. ఇది కేవలం జన్యు కణాల మీదనే ఆధారపడి వుండదు. కణాలలో హార్మోన్‌ల పెరుగుదల, ప్రమాణం వంటి సూక్ష్మ అంశాలు కూడా ఈ ప్రక్రియను ప్రభావితం చేస్తాయి. అందువల్ల వీటిలో ఏమాత్రం తేడా ఉన్నప్పటికీ ఇది వేలిముద్రలలో ప్రతిఫలిస్తుంది. జన్యు కణాల మీద అనేక అంశాల ప్రభావాన్ని అనుసరించి వేలిముద్రలు ఏర్పడతాయి. గర్భంలోని పిండం చుట్టూ ప్రవహించే అమ్నియో ద్రవంలో తేడాలు కూడా ఇందుకు కారణం.



# సంఘమిత్ర విజయగాథ

**థేరవాద బౌద్ధులంతా 26 డిసెంబర్ 2023న 'సంఘమిట్ట దే' జరుపుకుంటున్నారు. సంఘమిట్ట అంటే చాలామందికి తెలియకపోవచ్చు. సంఘమిత్ర అంటే చక్రవర్తి అశోకుడి కూతురిగా గుర్తుపట్టే అవకాశం ఉంది. అప్పటి పాలిభాషలో ఆమె పేరు సంఘమిట్ట మహాథేరి.**

డాక్టర్ దేవరాజు మహారాజు


ఆమె సోదరుడు మహింద మహాథేరా. ఈ థేరా-థేరి అనేవి వారు థేరవాద బౌద్ధంలో విషయాల్ని క్షుణ్ణంగా అభ్యసించి అత్యున్నత స్థాయికి అంటే ఇతరులకు బైద్ధదీక్ష ఇవ్వగల గురుస్థానానికి చేరారని అర్థం! మగవారైతే థేరా అని, మహిళలైతే థేరి అని అంటారు. అందులో ఈ అన్నాచెల్లెళ్లు ఇంకా ఉన్నత స్థాయికి చేరి, మహాథేరా-మహాథేరి అయ్యారు. త్ర-ద్ర పదాలు పాలిభాషలో ఉండవు. సంస్కృతీకరించబడిన భాషల్లో అవి చేరాయి. అందుకే మనం వారిని సంఘమిత్ర అని మహేంద్ర అని పిలుచుకుంటున్నాం. ఈ సంఘమిత్ర కోసం ఒక రోజు 'ఉందువపోయ'ను బౌద్ధులు ఎందుకు కేటాయించుకున్నారూ? అంటే, బౌద్ధం వ్యాపింపచేయడంలో ఆమె చేసిన విశేషమైన కృషికి గుర్తుగా సంవత్సరంలో చివరి పౌర్ణిమ (ఉందువప్)ను ఆమె స్మృతిలో జరుపుకుంటున్నారు. చారిత్రక దృష్టికోణంలో చూసినా, సాధారణ శకానికి ముందే అశోకుడు మహిళా దృష్టికోణంలో చూసినా, సాధారణ శకానికి ముందే అశోకుడు మహిళా సాధికారతకు ఎంత అవకాశమిచ్చాడో కూడా దీని ద్వారా మనం గ్రహించొచ్చు.

తమతమ మతాలు స్త్రీలకు సమాన హక్కులూ స్థాయి ఇస్తున్నాయని నేటి ఆధునిక కాలంలో మత ప్రబోధకులు గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ, నిజానికి పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. బౌద్ధంలో స్త్రీలకు ఆనాడు సమానస్థాయి కల్పించడం జరిగింది. బుద్ధుడు స్త్రీల పట్ల దయామయుడై వ్యవహరించేవాడు. వారి సామర్థ్యాన్ని గ్రహించి, ముఖ్యమైన బాధ్యతలు అప్పగించేవాడు. ఇది గ్రహించిన అశోకుడు ఈ విషయంలో బుద్ధుణ్ణి అనుసరించాడు. సాధారణ శకానికి ముందే మహిళలకు విద్యనందించాడు. అందుబాటులో ఉన్న ప్రయాణసౌకర్యాలు ఏవీ లేని ఆ కాలంలో స్వయంగా తన కూతురిని శ్రీలంకకు పంపాడు. అది కూడా ఆనాటి శ్రీలంక రాజు అభ్యర్థన మేరకు ఒక అధికార ప్రతినిధిగా పంపాడు. ఆ రకంగా సంఘమిత్ర విదేశానికి వెళ్లిన తొలి మహిళా రాయబారి అయ్యింది. అంతకు ముందే కొడుకు మహేంద్రను అశోకుడు శ్రీలంకకు పంపాడు. అతను అక్కడి పరిస్థితి గమనించి, అక్కడ ధమ్మదీక్ష తీసుకోవడానికి ఉత్సాహంగా ఎదురు చూస్తున్న అసంఖ్యాకంగా ఉన్న మహిళల్ని చూసి-బౌద్ధభిక్షుణిగా పూర్తి అర్హత సంపాదించిన తన చెల్లెలు సంఘమిత్రను పంపమని మహేంద్ర తండ్రికి ఉత్తరం పంపించాడు. శ్రీలంక నుండి వచ్చిన అభ్యర్థనలు అందుకుని అశోకుడు ఆలోచనలో పడ్డాడు. ఆడపిల్లను విదేశాలకు పంపడమా? పైగా ఒకసారి పంపిస్తే ఇక అంతే! ఆమె మళ్లీ భారత్‌కు తిరిగి వస్తుందనిగానీ, మళ్లీ కనబడుతుందనిగానీ నమ్మకం లేదు. ఆమె తన 'మిషన్'లో పూర్తిగా మునిగిపోయి మళ్లీ తిరిగి రాకపోవచ్చు. ఆరకంగా తన పిల్లలిద్దరినీ మళ్లీ చూసే అవకాశం కూడా ఉండకపోవచ్చు.



అప్పటికే సంఘమిత్ర కొడుకు సుమనను మరికొంతమంది కుటుంబ సభ్యులను తీసుకుని మహేంద్ర శ్రీలంక వెళ్లిపోయాడు. పిల్లల్ని మళ్లీ చూడలేనని తెలిసి కూడా, ఆ తండ్రి మనసు తల్లడిల్లుతున్నా-గుండె దిటవు చేసుకుని, బౌద్ధ ప్రచారానికి వారిని శ్రీలంక పంపడం చాలా గొప్ప విషయం! కన్నబిడ్డలిద్దర్నీ బౌద్ధ ప్రచారానికి పంపడమంటే, ఒకరకంగా సమాజ సేవకు నియుక్తుల్ని చేయడమే కదా? అన్న ఆలోచనరాగానే, అశోకుడు అంతటి కఠినమైన నిర్ణయానికి రాగలిగాడు. మహేంద్ర కోరిక మేరకు సంఘమిత్ర బుద్ధగయలోని బోధివృక్షం దగ్గర నుంచి ఒక చిన్న బోధిమొలక బంగారు తొట్టిలో పెట్టుకుని శ్రీలంకకు తీసుకుపోయింది. దాన్ని అక్కడ అనురాధపురం మహామేన తోటలో నాటారు. ఆ మొక్క మహావృక్షమై ఇప్పటికీ అక్కడ వైజ్ఞానికుల పర్యవేక్షణలో సురక్షితంగా ఉంది. ఆ తర్వాత శ్రీలంకలో భిక్షుణిల ఆరామాలకు సంఘమిత్ర పేరు పర్యాయపదమైపోయింది. థేరవాద బౌద్ధాన్ని బర్మా, చైనా, థాయ్‌ల్యాండ్, తైవాన్, కొరియా, వియత్నాం, ఫిలిప్పీన్స్‌లలో వ్యాపింపజేయడానికి ఆ వృక్షశాఖల్ని కొందరు భిక్షుణిలు ఆయా దేశాలకు తీసుకుపోయారు. అంటే సంఘమిత్ర ఆనాడు తీసుకుపోయిన మొక్క అలా ఎన్నో దేశాలకు చేరిందన్నమాట! సంఘమిత్ర తన పరివారంతో శ్రీలంక చేరిన రోజు సంవత్సరంలో చివర పూర్ణిమ, అందువల్ల, ఆరోజు ప్రాముఖ్యతను సంతరించుకుంది. అన్ని దేశాల బౌద్ధసంఘాలు ఆమె స్మృతిలో 'సంఘమిత్ర-డే'గా జరుపుకుంటున్నారు. దానిని వారు 'ఉపోసతపోయ'గా 'ఉడువపపోయ'గా జరుపుకుంటున్నారు. అశోకుడు తన కూతురు సంఘమిత్ర (ఆయాపాలి)కి తోడుగా ధమ్మపాలి, ఆయుపాలి, భేమ, ఉపలవన్న, ధమ్మాదిన్న వంటి భిక్షుణ్ణిలను కూడా పంపారు. కేవలం బౌద్ధవ్యాప్తికే కాకుండా శ్రీలంక సామాజిక, సాంస్కృతిక అభివృద్ధికి పాటుపడే వారంతా ఆ బృందంలో ఉండడం విశేషం. వారి నౌక శ్రీలంక జాఫ్నాలోని దంబకోలపటున (పట్టణం)కు చేరేసరికి అప్పటి రాజు తిస్స-స్వయంగా ఎదురువచ్చి స్వాగతం పలికాడు. సంఘమిత్ర కోసం అనురాధపురంలో పెద్ద బౌద్ధారామం కట్టించాడు. దాని పేరు 'హత్తలోక ఉపాసికారమయ'. జీవితాంతం అక్కడే ఉండి, భిక్షుణిల వ్యవస్థను ప్రతిష్టం చేసి, శ్రీలంకను బౌద్ధద్వీపంగా తీర్చిదిద్దిన ఘనత సంఘమిత్రదే!

సంఘమిట్టకు మరోపేరు ఆయాపాలి. ఆమె తొలి యవ్వనదశలో అగ్గిబ్రహ్మను వివాహం చేసుకుంది. వారికి ఒక కొడుకు. పేరు సుమన. భర్త, కొడుకు కూడా బౌద్ధం స్వీకరించిన వారే. కొంచెం



ముందూ వెనకలుగా వారూ శ్రీలంకకు చేరుకున్నారు. విరామం లేకుండా శ్రమించి శ్రీలంకను బౌద్ధద్వీపంగా మలిచిన సంఘమిత్ర, తన 79వ యేట అక్కడ తన ఆరామంలో ప్రశాంతంగా కన్నుమూసింది. అప్పటి రాజు ఉత్తియ ఎంతో భక్తి శ్రద్ధలతో స్వయంగా ఆమె అంత్యక్రియలు జరిపాడు. ఆమె భారతదేశం నుండి తీసుకుపోయిన బోధివృక్షం దగ్గరలోనే ఆమెకు అంత్యక్రియలు జరిగాయి. అక్కడే జరగాలని ఆమె బతికి ఉండగానే రాజు ఉత్తియకు చెప్పిందట! ఆయన ఆమె కోర్కెను గౌరవించాడు. ఆమె పేరుతో ఇప్పుడు అక్కడ ఒక స్థూపం ఉంది. శ్రీలంక బౌద్ధదేశంగా మారడానికి మరికొంత నేపథ్యం ఉంది. శ్రీలంకలోని బౌద్ధ చారిత్రక గ్రంథాల ఆధారంగా తెలిసేదేమంటే గౌతమబుద్ధుడు శ్రీలంకను మూడుసార్లు దర్శించాడు. అక్కడ ఆయన దర్శించిన 16 స్థలాల్ని అక్కడి బౌద్ధులు పవిత్రస్థలాలుగా భావిస్తారు. వాటిని 'సోలస్‌మస్తవ' అని వ్యవహరిస్తారు. దీనికి సంబంధించిన వివరాలన్నీ 'మహావంశ'లో వర్ణించబడ్డాయి. బుద్ధుడికి జ్ఞానోదయమైన తర్వాత 2 నెలలకు మొదటిసారి శ్రీలంకకు వెళ్లాడని, రెండోసారి ఐదేళ్ల వెళ్లాడని ఆధారాలు చెపుతున్నాయి. మొదటిసారి 'మహియన్యామ'కు వెళ్లి అక్షడియక్ష జాతి వారిని ఒప్పించి, గిరి-అనే ద్వీపానికి పంపించాడని, రెండవసారి 'నాగదీప'లో అడుగుపెట్టి చులోదర-మహోదర అనే నాగజాతి రాజుల మధ్య సింహాసనానికి (Jeweled chair) సంబంధించిన వివాదాన్ని పరిష్కరించాడనీ తెలుస్తూ ఉంది. ఇక మూడోసారి నాగవంశపు రాజు, మనియక్కిక ఆహ్వానంపై 500మంది బౌద్ధ భిక్షులతో సహా శ్రీలంకలోని 'కెలనీయ'కు చేరాడని, అక్కడ ధమ్మం బోధించాడని ఆధారాలున్నాయి. బుద్ధుడు కాలుమోపిన పర్వతం 'శ్రీపాద'గా ప్రాచుర్యం పొంది, బౌద్ధులకు ఒక ముఖ్యమైన యాత్రాస్థలమైంది.

అంతేకాదు, సమంతకుట, దివగుహావ, జయశ్రీ మహాబోధి, దువన్ విలిసాయ, తుపరమయ, సిలా సిటియ, ముతియన్గాన్ వంటి స్థలాలు బుద్ధుడు దర్శించాడని చెపుతారు. ఇవన్నీ ఆకాలంనాటి స్థలాల పేర్లు. ఇప్పుడు ఆ పేర్ల కూడా మారిపోయి ఉంటాయి. దేశం పేరే మారుతూ వస్తోంది. ఒకప్పటి సిలోన్ లంక అయ్యింది. లంక శ్రీలంక అయ్యింది! మార్పు సహజం!

**మెల్బోర్న్ నుంచి**

కథ

# గిల్ట్

మణి వడ్లమాని



**అన్ని రోజుల్లాగే ఆ రోజు కూడా... అనుకున్న అతనికి, తన జీవితం ఒక మలుపు తిరగబోతోందని అప్పుడు తెలీదు.**

.........................

**"మా వాడు అసలు చదవటం లేదు సారూ! నేను, మా ఆడమనిషి వాడిని కొట్టినా తిట్టినా కూడా మాట వినటం లేదు. మీరు డ్యూటీ నుంచి వచ్చాక కాస్త శ్రమ తీసుకుని వాడికి చదువు చెప్పండి సారు" అని బతిమాలుతున్నాడు నర్సయ్య.**

"నేను ఇంటిదగ్గర ఎవరికీ ప్రైవేట్లు చెప్పను నర్సయ్యా, బడిలో రోజంతా పిల్లల్తో వాగి వాగి ఇంటికొచ్చాక కూడా అదే పని మళ్లీ చెయ్యాలంటే నా వల్ల కాదు" అంటున్న వేణుమాధవ్ నోటమాట పూర్తయ్యిందో లేదో అన్నంత పనీ చేసేసాడు.

ఒక్క ఉదుటున వచ్చి అతని పాదాలు రెండూ పట్టుకొని బతిమాలసాగాడు.

"అంత మాట అనకండి సార్. చిన్నప్పుడు బడికిపోయి చదువుకోవాలని నాకు చాలా అనిపించేది. మా అయ్య మాత్రం సత్తే ఈల్లేదని చెప్పాడు. మాలా కాకుండా, వీడయినా చదువుకుంటాడని ఆశపడ్డాను. హు... ఆ దేముడు ఇదే రాసాడు కాబోలు.. మా ఆడది ఒకటే ఏడుపు.. అప్పుడే అనుకున్నా.. ఎంత కష్టపడయినా బిడ్డని చదివించాలని. వాడు ఇప్పుడు కనుక దారిలోకి రాకపోతే ఎందుకూ పనికి రాకుండా పోతాడు" అని బతిమాలుతుంటే మధ్యలోనే అందుకున్న సుధ "వాడిని చదివించే బాధ్యత మాది. నువ్వు ధైర్యంగా ఉంటు" అని నర్సయ్యకు చెప్పింది.

చిన్నప్పట్నుండీ పెరిగిన వాతావరణం ప్రభావం వల్లనో, చదివిన సాహిత్య ప్రభావం వల్లనోగానీ ఈ ప్రపంచాన్ని మార్చెయాలన్నంత ఆవేశం, మార్చివేయగలనన్న ఆత్మవిశ్వాసం రెండూ గుండె నిండా నింపుకున్న నిర్ణయంతో-

"సరేలే.. ఎలాగోలా వీలు చూసుకొని చదువు చెప్తాను" అని హామీ ఇచ్చాడు వేణు, నర్సయ్యకు.

"మీరు కలకాలం చల్లగా ఉండాలి" అన్నాడు మళ్లీ దండం పెడుతూ.

.........................

ఒకలాంటి విషాదం... పైగా అదో రకమైన ముసలివాసన, ఆలనా పాలనా పట్టించుకునేవాళ్లు లేక శరీరం మీద శ్రద్ధ పోయి ఏ పని చేయడానికి కూడా సహకరించని దుర్బలత్వం తాలూకు ముసలి వాసన అది. ఎప్పుడూ ట్రిమ్‌గా స్టైలిష్‌గా ఉండే ఆవిడని ఇలా చూస్తూంటే బాధగా వుంది చిరంజీవికి.

అంత ఖరీదయిన సోఫాలో ఉన్న ఆ మనిషి రసికారుతున్న పుండులా అసహ్యంగా, వికారంగా ఉంది.

అప్పుడే ఇంట్లోకి అడుగు పెట్టిన భార్యా, కూతురు ఆ ఆకారాన్ని నమ్మలేనట్టుగా చూసారు. చలికి ముడుచుకుపోయి సోఫాలో ఒక మూల ఒరిగిపోయి ఉంది ఆమె.

అనుకోకుండా హాస్పిటల్‌లో చూసినప్పుడు గుర్తు పట్టి వదిలేయకుండా ఇంటికి తీసుకువచ్చి పొరపాటు చేశానా..? అనిపించింది ఒక్క క్షణం చిరంజీవికి. అయితే ఆశాజనకంగా అనిపించిన ఒక్క విషయం... తన వాళ్ల కళ్లల్లో అసహ్యం కనిపించలేదు. అదే అతనికి కొండంత ధైర్యం ఇచ్చింది.

.........................

చాలా కాలం తర్వాత కలవడం వల్లనేమో ఏం మాట్లాడాలో తోచనితనం ఇద్దరి మధ్యా.

"అయితే మొత్తానికి ఈ ఊర్లో ఉన్నావన్నమాట" మౌనాన్ని ఆమే కదిలించారు.

"అవునన్నట్టు" తలూపాడు.

ఆవిడ చూపులు ఇల్లంతా కలయజూస్తున్నాయి.

ఆవిడనే గమనిస్తున్న చిరంజీవి కూడా తన చూపు అటు వైపు తిప్పాడు. ఆవిడ దృష్టి నెమ్మదిగా దేవుడి గది వైపుకు తిరిగింది. దేవుళ్ల పటాలు, అక్కడున్న ఖరీదయిన సామానుని ఆమె చూస్తున్నా మళ్లీ సోఫాలో ఒక మూల ఒరిగిపోయిన ఆవిడను అలా చూస్తున్నందుకు చిరంజీవికి తన మీద తనకే అసహ్యంగా అనిపించింది.

"ఆయన నిన్ను చాలాసార్లు తల్చుకునేవారు భోజనం చేస్తున్నప్పుడు" ఆవిడ తనలో తను అనుకుంటున్నట్టు, అది చిరంజీవికి వినబడేటట్టుగా అన్నారు.

వాళ్లింట్లో ఉన్నప్పటి జీవితానికీ ఇప్పటి జీవిత విధానానికీ ఏమాత్రం పొంతన లేదని ఆవిడకి స్పష్టంగా అర్థమయింది.

ఇంటిముందు కారు ఆగగానే మొదలైన గిల్ట్, అప్పుడు మాస్టారు వాళ్లకి చెప్పకుండా వదిలి వచ్చేయడంతోనే మొదలయింది. అదే అతని గుండెలో ముల్లులా గుచ్చుకుంది. గుండెజబ్బుతో చనిపోయిన మాస్టారు.. అవును తల్చుకుని ఉండి ఉంటారు.. ఆహా! రెక్కలు వచ్చిన పక్షిలా భలేగా ఎగిరిపోయాడే! అనుకుని ఉంటారు. మాస్టారికి ఒక్కసారన్నా కనిపించి ఉండాల్సింది, ఎప్పటికప్పుడు వెళదామనుకుంటూనే ఎదురు పడలేని గిల్టీ ఫీలింగ్. వాళ్లు అతని నుంచి ఆశించింది ఏదీ లేదు. చిరంజీవి వాళ్లకు మాట ఇచ్చినదీ లేదు.

అయినా ఏదో తెలియని అప్పగింత, అది ఆ మనసులకు మాత్రమే తెలుసు. వాళ్ల ఇల్లు అతని ఇంటిలా లేదు.

ఆ మాటకు వస్తే అతనికి తెలిసిన ఏ ఇంటిలానూ లేదు. ఆ ఇల్లు అతని కళ్లకు ఓ కొత్త ప్రపంచపు మాయా జలతారును సుతారంగా కప్పింది. ఓ సరికొత్త సాహితీ లోకానికి తలుపులు తెరిచింది.

ఆ ప్రపంచం అతనిలో కొత్త కొత్త ఆలోచనలను రేకెత్తించింది. ఉద్వేగంతో కంట తడిపెట్టించింది. ఆవేదనలో అశాంతిలో ముంచి ఎన్నో నిద్రలేని రాత్రుల్ని రుచి చూపించింది. రకరకాల ఉద్రిక్తతలతో, ఆవేశంతో, ఉక్కిరిబిక్కిరి చేసింది. అతనిని ఓ కొత్త మనిషిగా ఆవిష్కరించింది.

ఇంటికి ఎవరన్నా వస్తే మాస్టారు అతని భుజాల చుట్టూ చేయి వేసి "మా అబ్బాయి" అని చెప్పేంత అభిమానాన్ని సంపాదించుకున్నాడు చిరంజీవి. ఆ రెండు మూడేళ్ల అతడు తన ఇంట్లో ఉన్నది తక్కువ. మాస్టారింట్లో ఉన్నది ఎక్కువ.

కొన్ని రోజులు గడిచాయి.

ఓ రోజు సాయంత్రం తండ్రి పిలిచాడు... "నువ్వు అర్జంటుగా ఊరు వెళ్లిరావాలి, బట్టలు సర్దుకో"

"ఎప్పుడు నాన్నా?"

"ఈ రాత్రికే"

"అంత అర్జంటేమొచ్చింది?"

"ఏమోరా, మావయ్య నిన్ను వెంటనే పంపమన్నాడు"

"ఆయనకేం అవసరం వచ్చిందో? రాత్రికే వెళ్లాలా?"

"అవును.."

"ఇప్పటికిప్పుడు అంటే ఎట్లా నాన్నా? కొంచెం ముందు చెప్పొచ్చుగా" తండ్రి మీద విసుక్కున్నాడు.

"వెళ్లడానికి ఎంత టైమ్ కావాలిరా? అన్నం తిని బయలుదేరితే సరిపోతుంది"

"ఊరు వెళ్తున్నానని ఒకసారి చెప్పి వస్తాను మాస్టారుకి"

"రెండ్రోజుల్లో వచ్చే భాగ్యానికి ఇప్పుడు అంత దూరం వెళ్లి చెప్పి రావడం దేనికి? మళ్లీ టైమవుతుందేమో? రేపు పొద్దున నేను చెబుతాలే. నువ్వు ముందుకు రెడీ అవు" తండ్రి మాటలతో ఆగిపోయాడు.

**"నువ్వు అర్జంటుగా ఊరు వెళ్లిరావాలి, బట్టలు సర్దుకో" అన్నాడు నర్సయ్య.**

**"ఎప్పుడు నాన్నా?"**

**"ఈ రాత్రికే"**

**"అంత అర్జంటేమొచ్చింది?"**

**"ఏమోరా, మావయ్య నిన్ను వెంటనే పంపమన్నాడు"**

అప్పుడు తెలీదు వెళ్లేది రెండు రోజుల భాగ్యానికి కాదని. ఆ వెళ్లడం.. వెళ్లడం డైరెక్ట్‌గా ఉద్యోగంలో చేరడానికే అని. తనకి ఇష్టం లేదని చిరంజీవి ఎంత మొత్తుకున్నా వినలేదు. అదంతా ఏదో కుట్రలా అనిపించింది.

ఇంటికి వెళ్లిపోతానని పట్టుబట్టాడు.

రెండు రోజుల తర్వాత తండ్రి అక్కడికి వచ్చాడు. దిగులుగా ఉన్నాడు. కష్టం తప్ప ఏ ఆధారం లేని బతుకు, ఆయన మొహాన్ని చూస్తూ తన మనసులో మాట చెప్పలేని ఏదో పిరికితనం చిరంజీవిని ఆవరించింది. ఇక అక్కడే ఉండిపోయాడు.

అప్పటి నుంచే అతనికి, వాళ్లకి మధ్య తెలియని దూరం ఏర్పడింది.

...........................

ఉద్యోగం వచ్చిన తరువాత చిరంజీవికి తన పై ఆఫీసర్ వాళ్ల అమ్మాయితో కుదిరినప్పుడు, పెళ్లికి పిలవడానికి తన ఊరు వెళ్లి మాస్టారు ఇంటికి వెళ్లాడు. కానీ అప్పుడు ఏదో టూర్‌లో ఉన్నారని తెలిసింది. ఇక కుదరలేదు. అంతే... మరింత దూరం పెరిగింది.

రోజులు గడుస్తున్నాయి. చిరంజీవికి ఆఫీసులో, సొసైటీలో హోదా పెరిగింది. అతని మామగారు కూతురికి పెళ్లికానుకగా మంచి ఇల్లు కట్టించి ఇచ్చారు. గృహ ప్రవేశానికి వచ్చినప్పుడు చిరంజీవితో ఒక మాట అన్నాడు.

"మీ నాన్నకు నేనే చెప్పానురా.. వీడిని నాతో పంపెయ్యి. మీ ఊర్లో ఉంటే ఎందుకూ పనికి రాకుండా పోతాడని".

"సరే" అన్నాడు మీ నాన్న.

"ఇప్పుడు చూడు... నువ్వు సంఘంలో ఓ స్థానం సంపాదించుకుని వృద్ధిలోకి వచ్చావు. నీ చెల్లెళ్లకి వెనక్కి తిరిగి చూసుకోకుండా ఉండేలా చక్కటి సంబంధాలు తెచ్చి పెళ్లిళ్లు చేసావు. వయస్సులో ఎన్నో అనుకుంటాం.. అది చేసేయాలి, ఇది చేసేయాలి అని అనేక ఆశలు, ఆశయాలు ఉంటాయి.

అవన్నీ మనలాంటి వాళ్లకి కుదిరేవి కాదురా అబ్బాయి".

మావయ్య మాటలు అతనిలోని గిల్ట్‌ని, బాధను మరింత పెంచింది.

తర్వాత ఎవరో అటుగా రావడంతో సంభాషణ అక్కడితో ఆగిపోయింది.

...........................

మాస్టారు చనిపోయారని తెలిసినా పనుల వత్తిడి వల్ల వెళ్లలేకపోయాడు. మాస్టారి ఇంట్లో అతను గడిపిన జీవితమంతా ఇప్పుడు ముగిసిన ఓ అందమైన కల. అదంతా గత జన్మ తాలూకు జ్ఞాపకాల సుగంధంగానే ఉండిపోయింది. ఆదర్శాలకీ, వాస్తవానికీ మధ్య ఒక దుఃఖపు మరకలా అతను మిగిలిపోయాడు.

అదంతా మర్చిపోయాననే అనుకున్నాడు. కానీ ఎక్కడో గుండెలోతుల్లో మడిచి ఉంది. అతన్ని రహస్యంగా వెంబడిస్తూనే వుంది. అది పైకి కనిపించే దుఃఖం కాదు. ఏకాంత వేళలో మటుకు టప్‌మని పైకి వస్తుంది.

మాస్టారింట్లో జీవితపు మరో కోణాన్ని రుచి చూశాడు.

ఆ జీవితం గురించి తెలియకుండా ఉంటే అంతా బాగానే ఉంది అనుకుంటూ సంతోషంగా నిశ్చింతగా ఉండిపోయేవాడేమో. "నీకు నిజమైన ఆనందం, అందరితో పంచుకోవడంలోనే ఉంటుంది" అని మాస్టారు ఎప్పుడూ అంటుండేవారు.

అయినా సంతోషంగా లేదు చిరంజీవి ఓ ముసుగు వేసుకుని తిరుగుతున్న నిశ్శబ్ద దుఃఖంలా ఉన్నాడు. ఏదో వెలితి.. శూన్యం..అసంతృప్తి. తనదికాని జీవితాన్ని మోస్తున్న భావన. ఆవిడని చూసిన తర్వాత మర్చిపోయాననుకున్న గాయం తిరిగి రేగింది.

ఆశ్చర్యకరమైన విషయం ప్రశ్నార్థకంగా ఉన్నది, అదే తన తండ్రి! చదువు చెప్పమని బతిమాలిన అదే మనిషి, వాళ్లింట్లో ఉంటే ఎక్కడ తన కొడుకు మారిపోతాడో.. తన కుటుంబానికి ఆధారం కాకుండా పోతాడేమో అని ఆలోచించాడే తప్ప, తను చేసేదాని పర్యవసానం ఆలోచించలేదు. అందుకు తను కూడా కారణమే. ఇదీ సంగతి అని వాళ్లకి విడమర్చి చెప్పాల్సింది పోయి, తప్పు చేసిన వాడిలా, ఒక దొంగలా తప్పించుకుని పారిపోయాడు.

ఆ గిల్ట్ ఈరోజు ఆవిడ ముందు తల దించుకునేలా చేస్తోంది.

# ఫూల్స్ అంటే?

యామిజాల జగదీశ్

"ఏమిటి తమ్ముడూ, అదోలా ఉన్నావు? ఏమైంది?" తమ్ముడూ,

"నేనొక మంచి విద్యార్థిగా ఉండాలన్నదే నా ఆశ. కానీ అలా కుదరడం లేదండీ"

"అలాగా, అయినా ఒక్కటి చెప్పనా? నీ ఆశ తప్పేమీ కాదు. అది సవ్యమైన ఆశే. నువ్వలా ఆశించడమే ఓ పెద్ద విషయం".

"అవునా... అంతేనంటారా... థాంక్సండీ"

"అది సరేగానీ నీ చేతిలో ఏముంది?"

"కాగితమండీ"

"ఆ కాగితానికి ఎందుకని ఫుల్ స్కేప్ అని పేరు వచ్చిందో నీకు తెలుసా?"

"తెలీదండి"

"ఒకానొకప్పుడు లండన్‌లో ఓ అలవాటు ఉండేది. స్కూల్లో అడిగిన ప్రశ్నకు సరిగ్గా సమాధానం చెప్పని విద్యార్థికి టీచరు ఓ విచిత్రమైన శిక్ష విధించేవారు"

"ఏంటండీ అది"

"జవాబు చెప్పలేకపోయిన వారిని ఫూల్స్ అని చెప్పేవారు. అలా ఎందుకు చెప్పేవారంటే వారు సిగ్గు పడాలని. మరోసారి జవాబు చెప్పకుండా ఉండకూడదని. అంతేకాదు, వారి తలపై కాగితంతో ఓ టోపీ చేసి పెట్టుకోమంటారు. ఇలా టోపీ పెట్టుకున్న వాళ్లందరూ ఆరోజు క్లాసులో ఫూల్స్ అన్నమాట"

"ఇదేదో విచిత్రంగా ఉందండి"

ఈ ఫూల్స్ చేసే టోపీకి అవసరమైన కాగితం సైజు ఇప్పటి పూర్తి ఫుల్ సైజ్ కాగితమన్నమాట. ఈ కొలత మేరకు ఫూల్స్ క్యాప్ సైజ్ అని పేరు వచ్చింది".

మీరు చెప్పిన విషయం బాగుందండీ! మీరు చెప్పిన జవాబు ఆసక్తికరంగా ఉందండి. కానీ మా టీచరు అలా కాదండీ"

"మీ టీచరు తీరేంటీ"

"నా లాంటి విద్యార్థికి కలిగిన సందేహాన్ని తీర్చడం టీచరు కనీస కర్తవ్యం కదండీ!"

"అవును. నువ్వు చెప్పింది నూటికి నూరు శాతం సబబే"

"కానీ నేనో ప్రశ్నకు జవాబేమిటని అడిగితే నన్ను క్లాసులోంచి బయటకు పంపించేసారండీ మా టీచరు"

"ఎక్కడి నుంచి"

"పరీక్షహాలు నుంచి సారొ"

-2-

మంచికి రోజులు కావు..

"ఈ ప్రపంచంలో నిజం, నిజాయితీ ఈ రెండింటికీ తగిన గౌరవం లేకుండా పోయిందండి. ఏమంటారు?" అని అడిగాను ఒకరిని.



"మీరు చెప్పింది నిజమే. కానీ నేను మీ అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవించనండి. కొంతవరకు నిజం కావచ్చు... ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ఉంటుందండి"

"అంతేనంటారా?"

"ఇది నేను చెప్తున్నది కాదు కదండీ.. రీడర్స్ డైజెస్ట్ పత్రిక అలా చెప్తోంది. ఆ పత్రిక ఓ విచిత్రమైన సర్వే జరిపింది"

"ఎలాగంటారు?"

"ముప్పై డాలర్ల చొప్పున ఉంచిన ఎనభై మనీ పర్సులను ఇంగ్లండులోని వివిధ ప్రాంతాలలో ఉన్న వీధులలో ఉంచింది".

"ఎందుకోసం?"

"ఇంగ్లండులో అత్యంత నిజాయితీగల నగరమేదో తెలుసుకోవడం కోసం అలా చేసింది"

"బాగానే ఉంది. మరి వారికి సరైన సమాధానం లభించిందా?"

"గ్లాస్కో... ఎల్మిష్టన్ ఎనభై శాతం మనీపర్సులు మళ్లీ దొరికాయట. అందులోనూ ఆ పర్సులను అప్పగించిన వారిలో ఎక్కువ శాతం మంది మహిళలేనట. కార్డిల్ నగరంలో మాత్రం నలభై శాతం మనీపర్సులు మాత్రమే వెనక్కొచ్చాయట".

నేను కూడా వీలైనంత వరకు నిజాయితీగా ఉండటానికే ఆశ పడుతున్నాను... కానీ కావడం లేదండీ".

"ఎందుకండీ... ఏమైంది?"

"కొంత కాలం క్రితం నేనొకరి దగ్గర వంద రూపాయలు అప్పు తీసుకున్నాను. ఈరోజు మార్గమధ్యంలో అతను నాకు ఎదురుపడి నిలదీశాడు. తన దగ్గర అప్పుగా తీసుకున్న వంద రూపాయలు తిరిగివ్వమని పట్టుపట్టాడు".

"ఆ తర్వాత?"

"నేను ఇరవై నాలుగ్గంటల టైమడిగాను"

"ఎందుకూ..?"

"ఈలోపు ఎక్కడికైనా పారిపోవాలని".

---

"అవునూ చిరంజీవి.. అంత హఠాత్తుగా మాయమైపోయావు.. ఏమయ్యావు?"

అంతవరకూ ఏ ప్రశ్న వస్తుందని భయపడుతూ ఉన్నాడో ఏది అడగకూడదని అనుకుంటున్నాడో ఆ క్షణం రానే వచ్చింది.

"ఏమయ్యాను? యుద్ధానికి భయపడి యుద్ధం కూడా మొదలెట్టక ముందే పారిపోయాను. రిస్కులు లేని భద్ర జీవితంలోకి.. కంఫర్ట్ జోన్‌లోకి పారిపోయాను" అని మనసులో అనుకున్నాడు చిరంజీవి.

ఇన్నాళ్లు తనకు నచ్చని తనతో యుద్ధం చేస్తున్నాడని మరో మనిషిలా ఉండలేనితనాన్ని ఎప్పటికీ మోస్తూనే ఉండాల్సిన స్థితిలో ఉన్నాడని ఎలా చెప్పడం? ఆవిడతో.." అనుకుంటూ ఆమె వైపు చూసాడు చిరంజీవి. అంతే..! స్థాణువైపోయాడు.

తను చెప్పే జవాబు వినాల్సిన అవసరం లేదన్నట్లుగా ఆవిడ ఎప్పుడో ప్రాణం విడిచింది.

# 'వావిళ్ల' భాషాసేవ

జయసూర్య




వావిళ్ల రామస్వామి శాస్త్రులు సుమారు 200 సంవత్సరాల క్రితం స్థాపించిన వావిళ్లవారి సంస్థ సంస్కృతాంధ్ర సాహిత్యాలకు అద్వితీయ సేవలందిస్తోంది. దక్షిణ భారతావనిలో ప్రాచీన సంస్కృత సాహిత్యాన్ని తెలుగు లిపిలో ప్రచురించి తెలుగు సంస్కృత భాషా సాహిత్య ప్రచారానికి, మరుగున పడిన గ్రంథాలను సంస్కరించి కొన్నింటికి టీకా తాత్పర్యాలను రాయించి ముద్రించి ఉమ్మడి మద్రాస్ నగరం కార్య స్థానంగా వావిళ్ల సంస్థ వెల్లివిరిసింది.

**“బాలశిక్ష మొదలు భారతంబు వరకు, గ్రంథమేదియైన కావలసిన వ్రాయుడింక నేల 'వావిళ్ల' కనియెడు, పలుకె తెలుగునాట నిలచె నేడు”** అన్నారు నాటి మదరాసు విశ్వవిద్యాలయాంధ్ర భాషోపన్యాసకునిగా నిడదవోలు వేంకటరావు.

ఆంధ్ర వాఙ్మయ చరిత్రలో తెలుగు ముద్రణ వెలయించిన మొట్టమొదటి ఘనకీర్తిగల సంస్థ 'వావిళ్ల' అమోఘ భాషా, సాహితీ సేవలు అందించింది. తొలుత రామస్వామి శాస్త్రి వ్యవస్థాపకునిగా ప్రచురణ రంగంలోకి అడుగుపెట్టి తన జీవిత కాలంలో 140 గ్రంథాలకు పైగా పరిష్కరించి, ప్రచురించి అద్వితీయ మాతృభాషా సేవలు అందించారు. భాషోద్ధారక, కళా ప్రపూర్ణ జాతీయవాదిగా తండ్రి అడుగు జాడలలో వావిళ్ల వేంకటేశ్వర శాస్త్రులు వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ పేరిట చెన్నై నుంచి సంస్థను విస్తృతపరిచి ముద్రణాలయం చురుకుగా కొనసాగించారు. ఎన్నో అకాడమీలు, ప్రభుత్వ పరంగా చేయని మహత్కార్యం సంస్థ సాధిస్తోంది. తెలుగు గ్రంథాల ప్రచురణే కాకుండా ఆంధ్రోద్యమ రథ సారథిగా, పత్రికా రచయితగా, త్రిలింగ పత్రిక ద్వారా వేంకటేశ్వర్లు దేశ, భాషాభిమానాన్ని స్ఫూర్తివంతంగా దక్షిణ భారతావనిలో ఉమ్మడి తెలుగు రాష్ట్రం కేంద్రంగా జీవితాంతం కొనసాగించారు. నిర్దుష్టంగా, ప్రామాణికంగా వేయికి పైగా వివిధ సంస్కృతాంధ్ర గ్రంథాలను ప్రచురించిన వావిళ్ల సంస్థ, రామస్వామి శాస్త్రులు కేవలం వ్యాపార లాభాపేక్షతో ఆవిర్భవింపచేయలేదు. వేద పండితులు, సంస్కృతాంధ్ర భాషా పాండిత్య ప్రవీణులు కావటంతో హైందవ సంస్కృతి, సనాతన ధర్మ ప్రాచుర్య లక్ష్యంతో ఎన్నో అమూల్య గ్రంథాలు కాలగర్భంలో కనుమరుగైపోకుండా సంరక్షించే బాధ్యతను నిర్వర్తించారు.

వావిళ్ల వేంకటేశ్వర శాస్త్రులు, లోకమాన్య బాలగంగాధర తిలక్ సూచన మేరకు, తిలక్ మరాఠీలో రచించిన భగవద్గీతను గీతా రహస్యంగా తెలుగులోకి అనువదింపచేసి ప్రచురింపచేసారు.



ముద్రణ యంత్ర సామగ్రి, ప్రింటింగ్ లేని ఆ రోజులలో ఎంతో వ్యయ ప్రయాసలతో వావిళ్ల ప్రెస్ తండ్రీ కొడుకుల అవిరళ కృషి సత్ఫలితంగా శతాబ్దాల తరబడి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో, నాటి బ్రిటిష్ పాలకుల నిషేధపు ఉత్తర్వులు, న్యాయ స్థానాలలో కేసులు ఎదుర్కొంటూ ముందుకు సాగింది. తెలుగు, తమిళ, ఆంగ్ల భాషలలో వావిళ్ల ప్రెస్ ద్వారా నిక్షిప్త సాహిత్యం ఎంతో వెలుగు చూసింది. అప్పటి కాలమాన పరిస్థితులలో ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో అంతర్భాగమైన తెలుగు భాష, సంస్కృతి, సాహిత్యాలకు గుర్తింపు లేదు. తమిళ నాయకుల పక్షపాత వైఖరులు ఎదుర్కోవలసి వచ్చేది. అన్ని రంగాలలో వున్న తమిళ ప్రాభల్యం క్షీణింపచేసి, స్వజాతి మాతృభాష పునరుత్తేజం లక్ష్యంగా వావిళ్ల ప్రెస్ అడుగులు వేసింది. దేశ స్వాతంత్ర్య పోరాటంలోనే ఆంధ్ర రాష్ట్రోద్యమం వెల్లివిరిసే ఉద్యమాలకు వావిళ్ల ప్రెస్ బాసటగా నిలిచింది.

మద్రాస్ మహా నగరంలో తెలుగు పత్రికా రంగం స్వాతంత్ర్య పోరాట కాలంలోనే ఆంధ్ర రాష్ట్రం తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆవిర్భవించే దిశలో ఆంధ్రోద్యమ స్ఫూర్తికి నాందిగా తన వాణిని వినిపింపచేస్తున్న రోజులవి. 1869 ప్రాంతాలలో ముందు రామస్వామి శాస్త్రి ఎన్నో ఊళ్లు తిరిగి రాతప్రతులు సేకరించి ప్రాచీన కావ్యాలను టీకా తాత్పర్యాలతో సహా ప్రచురింపచేసే భాషోద్యమాన్ని కొనసాగించిన చారిత్రక పరిణామాలను వావిళ్ల వారసత్వంగా, వేంకటేశ్వర శాస్త్రి మలుపు తిప్పారు.

వావిళ్ల సంస్థ 'త్రిలింగ' తెలుగు వారపత్రిక, 'ఫెడరేటెడ్ ఇండియా' ఆంగ్ల మాసపత్రిక, పెక్కు ప్రజాహిత సంస్థలతో బాంధవ్యంతో వావిళ్ల ప్రెస్ ఎనలేని సేవలందించి. నాటి జాతీయ నాయకులకు, సాహితీవేత్తలకు, ఉద్యమకారులకు వావిళ్ల ప్రెస్ అండగా నిలిచింది. ఆంధ్ర భాషా వ్యాప్తికి గ్రంథాలయోద్యమంలో భాగంగా ఉచితంగా గ్రంథాల ప్రచురణలతో తెలుగు సాహితీ రంగం వెల్లివిరిసింది. ఆంధ్ర వాణిజ్య మండలి వావిళ్ల కృషి ఫలితమే.

వావిళ్ల సంస్థ అయిదు దశాబ్దాల ప్రజాహిత, ప్రచురణ కార్యకలాపాలు కొనసాగించింది. ఆంధ్ర వాఙ్మయ చరిత్రలో తెలుగు భాషా, సాహితీ ముద్రణా వెన్నెల దీప్తి ప్రసరింపచేసిన వావిళ్లవారిని ఆంధ్ర విశ్వకళాపరిషత్ 'కళాప్రపూర్ణ'తో సత్కరించింది. 1956 సంవత్సరం ఫిబ్రవరిలో వావిళ్ల వేంకటేశ్వర శాస్త్రి కన్ను మూసారు.





ఆలయదర్శనం

# స్వయంభూ క్షేత్రం 'మోపిదేవి'

ఇలపావులూరి వెంకటేశ్వర్లు

**ఆది దంపతులైన శివ పార్వతుల ప్రియపుత్రుడైన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆరాధన భారతదేశంలోనే కాదు పొరుగు దేశాలైన శ్రీలంక, మలేషియా, సింగపూర్, మారిషస్‌లతో పాటు తమిళ ప్రజలు ఎక్కడ అధిక సంఖ్యలో ఉంటారో అక్కడ తప్పకుండా శ్రీ షణ్ముఖునికి ఒక ఆలయం తప్పకుండా ఉంటుంది.**

శ్రీ సుబ్రహ్మణ్య ఆరాధన తమిళనాడులో ప్రాధాన్యత కలిగి వుంది. కారణం ఏమిటంటే పురాతన తమిళ గ్రంథాలు తగిన వివరణ ఇస్తున్నాయి. శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారు 'మురుగ(క)' అని సంబోధిస్తారు.

ఈ మూడు అక్షరాలు త్రిమూర్తులకు సంకేతం. 'ము' అనగా శ్రీ మహావిష్ణువు మరో పేరైన ముకుందుడు అన్నదానికి, 'రు' అంటే రుద్రుడు, 'క' అంటే కమలాసనుడు బ్రహ్మకు సంకేతాలని పురాతన తమిళ గ్రంథాలు తెలుపుతున్నాయి. మురుగ అంటే స్ఫురద్రూపి, దైవత్వం, యువకుడు, మూర్తీభవించిన మగతనానికి నిదర్శనం అన్న అర్థాలు ఉన్నాయి అని అంటారు.

స్వామి మరో పేరు షణ్ముఖ లేక ఆర్ముగం.. అంటే ఆరు ముఖాలు కలిగినవాడు అని ఆరు ముఖాలు పంచేంద్రియాలకు, మనస్సు కు సంకేతాలు. వాటి మధ్య ఉండే సత్సంబంధం, జ్ఞాన సముపార్జనకు మార్గం సుగమం చేస్తుంది.

వేలాయుధన్ అంటే వేల్ (శూలం)ని ఆయుధంగా ధరించినవాడు, అజ్ఞానాన్ని తొలగించేవాడు అని కూడా చెబుతారు.

ఇలా స్వామివారి నామాలకు అనేక ప్రత్యేకతలు, విశేష అర్థాలు ఉన్నాయి.

అంతేకాకుండా శ్రీ షణ్ముఖుని ఆదేశం మేరకు అగస్త్య మహర్షి పొదిగై పర్వత గుహలో ఉండి సంస్కృతంతో పాటు తమిళ భాషకు అంకురార్పణ చేశారని కూడా ఆ గ్రంథాలు పేర్కొంటున్నాయి.

ఆరు పాడై వీడుగా ప్రసిద్ధికెక్కిన ఆరు ముఖ్య ఆలయాలతో పాటు మరెన్నో విశేష ఆలయాలు కార్తికేయునికి తమిళనాట ఉన్నాయి.

శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆరాధన తెలుగు రాష్ట్రాల్లో కూడా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనూ సుబ్రహ్మణ్య క్షేత్రాలు ఉండటం దానికి నిదర్శనం అని చెప్పుకోవచ్చు. వీటిల్లో కృష్ణా జిల్లాలోని మోపిదేవి క్షేత్రం అగ్రస్థానంలో ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.

స్వామి ఇక్కడ స్వయంభూగా అవతరించారు అని క్షేత్రగాథ తెలియచేస్తోంది.

## క్షేత్ర గాథ

ఒకసారి మహర్షులు పార్వతీ పరమేశ్వరుల దర్శనార్థం కైలాసానికి వెళ్లారట. ఆ సమయంలో అక్కడ అమ్మ ఒడిలో కూర్చున్న బాల మురుగన్ మునుల గడ్డాలు, మీసాలు, సంస్కారం లేని జడలు కట్టిన జుట్టు, వారి వస్త్రధారణ చూసి అపహాస్యం చేస్తూ నవ్వారట.

అమ్మవారు బాలుని వారించి మహర్షుల పట్ల అమర్యాదగా ప్రవర్తించడం మహా అపరాధం అన్నారట.

తాను చేసింది ఎంతటి తప్పిదమో అర్థం చేసుకొన్నా పరిహారార్థం తపస్సు చేయాలని నిర్ణయించుకుని తల్లిదండ్రుల అనుమతితో కృష్ణా తీరంలో కుమార క్షేత్రం అనువైనదిగా భావించి, అక్కడికి వెళ్లి ఒక వాల్మీకంలో కూర్చొని నిరంతర ధ్యానంలో మునిగిపోయారట మురుగన్.

కొన్ని సంవత్సరాలు గడిచిపోయాయి. మహర్షి అగస్త్యుని సతీమణి లోపాముద్ర, శిష్య ప్రశిష్యులతో అక్కడికి వచ్చారు. ఆయనక్కడికి రావడం వెనుక లోక కల్యాణం కోసం త్రిమూర్తులు ఆయనను ఆదేశించిడం. ఎందుకంటే ఆయన శిష్యుడైన వింధ్య పర్వత రాజు మిగిలిన పర్వతాలపై ఆధిపత్యం చూపించుకోడానికి తన ఆకారానికి ఆటంకం ఏర్పడింది.

ముఖ్యంగా లోకానికి వెలుగు చూపే సూర్యచంద్రుల సంచారానికి పూర్తి స్థాయిలో అవరోధం కలగడంతో ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యారు.

ఆ పరిస్థితిని సరిదిద్దగలవాడు వింధ్యుని గురువైన అగస్త్య మహర్షి అని నిర్ణయించారట త్రిమూర్తులు. ఆయనను పిలిచి పరమేశ్వరుడు తన శిష్య ప్రశిష్యులతో కలిసి దక్షిణ దేశానికి తరలివెళ్లమని ఆదేశించారు.

అదే సమయంలో ఆయనకు రెండు వరాలు ఇచ్చారు. పార్వతీ దేవితో తనకు జరిగే కల్యాణాన్ని ఆయన ఎక్కడినుండైనా వీక్షించే అవకాశంతో పాటు ఆయన ప్రతిష్ఠించే లింగాలకు చిరస్థాయిగా ప్రజల ఆదరణ ఉండేలా వరాలు ప్రసాదించారు.

వంగి గురువుకు వినమ్రంగా నమస్కరించిన వింధ్యుణ్ణి ఆశీర్వదించి "తాను తిరిగి వచ్చేవరకు ఇదే విధంగా ఉండమని" ఆదేశించారట మహర్షి.



అడ్డంకి తొలగిపోవడంతో లోకానికి ఏర్పడిన ఇబ్బంది కూడా తొలగిపోయింది. అలా దక్షిణ భారతదేశానికి తరలి వచ్చిన మహర్షి తన నిత్య పూజల నిమిత్తం ఎన్నో శివ లింగాలను అనేక ప్రాంతాలలో ప్రతిష్ఠించారు. అందుకే దక్షిణ భారతదేశంలో అధిక శాతం ఆలయాలలో శ్రీ అగస్త్యేశ్వర స్వామిగా మహేశ్వరుడు దర్శనమిస్తారు.

ఒకనాడు పావన కృష్ణా తీరానికి విచ్చేసిన మహర్షికి ఈ క్షేత్రంలో అనేక పాముపుట్టలు కనిపించాయట. అందులో ఒకటి దివ్యకాంతులతో వెలిగిపోతూ సమీపంలోకి వెళ్లి వింటే 'నమఃశివాయ' అన్న పంచాక్షరీ మంత్రం వినిపించిందట. అంతేకాకుండా జాతి వైరం లేకుండా పాము ముంగీసలు, మయూరాలు, సర్పాలు స్నేహంగా మెలగడం కనిపించింది.

కైలాసనాథుని ప్రార్థించి ఆ వాల్మీకం నుండి వేయి పడగలతో కూడిన శివలింగాన్ని వెలికితీసి ప్రతిష్ఠించి భక్తి శ్రద్ధలతో పూజించి కుమార క్షేత్రం అని పేరు పెట్టారు.

నాటి నుండి స్వయంవ్యక్తగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వెలసిన కుమార క్షేత్రం భక్తుల ఆదరణతో దిన దిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెంది ఇప్పటి రూపును సంతరించుకొన్నది.

## ఆలయ విశేషాలు

మోపిదేవి గ్రామం నడిబొడ్డున ప్రధాన రహదారి మీద ఉండే ఆలయం ప్రస్తుతం సుందర రూపంతో భక్తులకు సకల సౌకర్యాలతో అభివృద్ధి చెందింది. మూడంతస్తుల రాజగోపురం అనుసంధిస్తూ ప్రహారీగోడ ఉంది. అక్కడ శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాలను దర్శించుకోవచ్చు. నూతనంగా నిర్మించిన ముఖ మండపం వర్ణమయ శిల్పాలతో అలరారుతూ దర్శనమిస్తుంది. గర్భాలయంలో లింగ రూపంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, ఇరు పక్కలా ప్రత్యేక సన్నిధులలో దేవేరులైన శ్రీవల్లీ, శ్రీదేవసేనలతో భక్తులను అనుగ్రహిస్తారు. ఆలయం వెలుపల పెద్ద వృక్షం కింద భక్తులు తమకు ఏర్పడిన సర్ప దోషం తొలగించుకోడానికి ప్రతిష్ఠించిన నాగశిలలు కనిపిస్తాయి.

## ప్రత్యేక పూజలు, ఉత్సవాలు

ఉదయం ఆరు గంటల నుండి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు; తిరిగి సాయంత్రం నాలుగు నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు భక్తుల సౌకర్యార్థం తెరిచి వుండే ఆలయంలో నియమంగా నిత్యపూజలు జరుగుతాయి. ప్రతిరోజూ సాయంత్రం పంచహారతులు, చతుర్వేద స్వస్తి జరుపుతారు.

ప్రతి నెలా కృత్తికా నక్షత్రం రోజున అష్టోత్తర శత కలష అభిషేక పూర్వక కళ్యాణ మాల(ఆర్జిత సేవ) నిర్వహిస్తారు.

మహాశివరాత్రి, ఉగాది, వినాయక చవితి, దసరా నవరాత్రులు, నాగుల చవితి, శ్రీ సుబ్రహ్మణ్య షష్టి, స్వామి జన్మ నక్షత్రం అయిన ఆషాఢ మాస కృత్తికా నక్షత్రం రోజున పవిత్రోత్సవాలు ఏర్పాటు చేస్తారు.

స్వామివారి బ్రహ్మోత్సవాలు మాఘం మాసం చవితి నుండి అష్టమి వరకు ఘనంగా నిర్వహిస్తారు. స్వర్ణ బిల్వ పత్ర అర్చన, నాగ ప్రతిష్ఠ లాంటి ప్రత్యేక ఆర్జిత సేవలు కూడా ఉన్నాయి. మంగళవారం, ఆదివారం, అమావాస్య, షష్టి రోజులలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారు.

శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి సమీపంలో పురాతన ఈశ్వరాలయం ఉంది. కైలాస నాథుడు అక్కడ శ్రీ సకలేశ్వర స్వామిగా పూజింపబడు తున్నారు. శ్రీ వినాయక, శ్రీ పార్వతీదేవి, శ్రీ ఆంజనేయ స్వామి ఆదిగా గల దేవీ దేవతలు ఉపాలయాలలో కొలువై ఉన్నారు. ప్రత్యేక నవగ్రహం మండపం ఉంది. రాష్ట్రంలోనే కాదు, పొరుగు రాష్ట్రాలలోకూడా ప్రసిద్ధికెక్కిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయం చేరుకోడానికి విజయవాడ నుండి బస్సు



సౌకర్యం ఉంది.

మోపిదేవిలో తగుమాత్రపు సాధారణ వసతి సౌకర్యాలు లభిస్తాయి. సౌకర్యవంతమైన వసతి విజయవాడ లేక మచిలీపట్నంలలో దొరుకుతుంది. ◆

## రచనలకు ఆహ్వానం

**రచయితల నుండి కథలు, కవితలు, సమకాలీన వ్యాసాలు స్వాగతిస్తున్నాం. రచనలతో పాటు మీ పేరు, చిరునామా, హామీపత్రం తప్పనిసరిగా జతచేయాలి. ఎంపిక కాని రచనలు తిప్పి పంపగోరేవారు తగిన పోస్టేజీ జత చేసిన కవరు పంపించాలి. ఇతర పత్రికల పరిశీలనలో ఉన్న రచనలు పంపించకండి. రచనలు పంపించాల్సిన చిరునామా:**

**ఎడిటర్, ఆదివారం వార్త, నం.396, లోయర్ ట్యాంక్ బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.**

**sunmagvaartha@gmail.com**

షేక్ అబ్దుల్ హాకీం జాని

# యూరప్‌లో రాజభవనాలు

**యూరప్‌లో** అనేక అద్భుతమైన రాజభవనాలు ఉన్నాయి. కళాసంపదకు నిలయంగా భాసిల్లుతున్నాయి ఆ భవనాలు. వాటిలో కొన్ని అద్భుత రాజభవనాల గురించి తెలుసుకుందాం.



## చాంబోర్డ్ కోట

మొదటి ఫ్రాన్సిస్ రాజు దండ యాత్రలు చేసి యూరప్‌లోని పలు ప్రాంతాలలో తన ఆధిపత్యాన్ని చాటుకోవాలని భావించాడు. తన కీర్తి ప్రతిష్ఠలను పెంచుకోవడం కోసం ఫ్రాన్స్ నడిబొడ్డులో చలోన్నెస్ మధ్య ఉన్న లోయర్ నదిని ఆనుకుని ఉన్న సారవంతమైన లోయలో కళాఖండాలతో నిండిన ఓ అద్భుతమైన రాజభవంతిని నిర్మించాలనే కోరిక అతని మనస్సులో 1516లో ఆవిర్భవించింది. ఇక్కడి ప్రాంతాలలో అతను తరచూ వేటకు వెళ్లేవాడు. అందువల్ల ఇక్కడ కోటను నిర్మించాలని భావించాడు. అనుకున్నదే తడవు ఫ్రాన్స్‌లోని కాసన్ నది పరివాహక ప్రాంతంలో లోయర్ వద్ద అద్భుతమైన రాజభవనాన్ని నిర్మించాడు. మొదటి ఫ్రాన్సిస్ 25 జనవరి 1515లో తన 20వ యేట ఫ్రాన్స్ రాజుగా పట్టాభిషిక్తుడైనాడు. చిన్న వయస్సులోనే అధికారం చేపట్టిన అతనికి రాజ్యకాంక్షతో పాటు స్త్రీలోలుడనే అపవాదు కూడా ఉంది. చాంబోర్డ్ కోట నిర్మాణం 1519లో ప్రారంభమైంది. ఈ కోట నిర్మాణం 1547 వరకు పూర్తి కాలేదు. 1521–1526 మధ్య కాలంలో ఇటాలియన్ యుద్ధం కారణంగా నిర్మాణ పనులకు అంతరాయం కలిగింది. 14వ లూయీ ది గ్రేట్ పాలన కాలం వరకు నిర్మాణ పనులు జరుగుతూనే ఉన్నాయి. "నేను ఈ కోట పూర్తి కావడం చూడలేను" అని మొదటి ఫ్రాన్సిస్ అప్పట్లో ప్రకటించడం జరిగింది. అతడు అన్నట్లుగానే ఈ నిర్మాణం పూర్తి అయ్యేవరకు మొదటి ఫ్రాన్సిస్ జీవించలేదు. అతని ఆధ్వర్యంలో ఈ కోట అధిక భాగం నిర్మాణం జరిగింది. కొన్ని రోజులు ఈ కోటలో అతను ఏడు వారాల పాటు నివసించాడు. కోట నిర్మాణంలో 18 వందల మంది కార్మికులు పనిచేశారు. 1792లో ఫ్రెంచ్ విప్లవం నేపథ్యంలో విప్లవకారులు చాంబోర్డ్ కోట రాచరిక చిహ్నంగా పూర్తి కావడానికి వ్యతిరేకించి దీన్ని విధ్వంసం చేయాలనుకున్నారు. కొంత కలపను, గృహోపకరణాలను కూడా తొలగించారు. ఆ తరువాత ఇది అక్కడి ప్రభుత్వ అధీనంలోకి రావడంలో అభివృద్ధి చేసి పర్యాటక స్థలంగా మార్చారు. దాదాపు 13 వేల ఎకరాల స్థలాన్ని ఎంచుకుని అందులో 56 మీటర్ల ఎత్తులో ఈ కోట నిర్మాణం చేశారు. ఇందులో 440 విశాలమైన గదులను నిర్మించి కళా సంపదతో నింపారు. చాంబోర్డ్ కోటలోని మెట్లను ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చిత్రకారుడు, ఇంజినీరు, ఆర్కిటెక్ట్ లియొనార్డో డావిన్సీ అద్భుతంగా రూపొందించారు. దాదాపు 800 స్తంభాలు చాంబోర్డ్ కోటలో ఉన్నాయి. 18వ శతాబ్దంలో కూడా కోట చుట్టూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. ప్రతి అంతస్థులో అతి విశాలమైన హాళ్లు నిర్మించారు. భారీ గదులు, ఎత్తైన పైకప్పు, విశాలమైన కిటికీలతో అద్భుతంగా నిర్మించారు. ఎనిమిది వందల పొదలు, ఆరు వందల చెట్లు, పదిహేను వందలకు పైగా మొక్కలు, సుమారు పందొమ్మిది వేల మీటర్ల విస్తీర్ణంలో పచ్చిక బయళ్లతో అద్భుతంగా తీర్చిదిద్దారు.

2016లో ఈ ప్రాంతంలో వచ్చిన వరదల కారణంగా మైదానంలోని చెట్లు, పచ్చిక బయళ్లకు నష్టం వాటిల్లింది. పలు రకాల వన్యప్రాణులు, అనేక జాతుల పక్షులను కూడా ఈ ప్రాంతంలో తిలకించవచ్చు. చాంబోర్డ్ కోటకు యునెస్కోవారు ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపునిచ్చారు.

## వెర్సయిల్లిస్ కోట

ప్యారిస్ నగరానికి సుమారు ఇరవై కి.మీ. దూరంలో నైరుతీ పశ్చిమాన ఉన్న వెర్సయిల్లిస్ కోటను నిర్మించారు. వెర్సయిల్లిస్ పట్టణంలో ఈ కోటను నిర్మించారు.







13వ లూయిస్ తన వేట విడిదిగా ఈ కోటను మూడు విభాగాల్లో నిర్మించాడు. 1668లో రాజాస్థానాన్ని ప్యారిస్ నుండి వెర్సల్లిస్‌కు తరలించారు. ఆ తరువాత లూయిస్-14 నుండి లూయిస్-16 వరకు అనేకమంది ఫ్రెంచ్ రాజులకు వెర్సల్లిస్ కోట ప్రధాన నివాసంగా ఉంది.


వేలమంది ఈ కోటలో సమావేశాలు జరుపుకోవడానికి వీలుగా నిర్మించారు. 1300 గదులు, 1252 దీపాల వెలుగుతో విరాజిల్లుతోంది. ప్రతి ఏడాది లక్షలాది మంది ప్రపంచ పర్యాటకులు ఈ వెర్సల్లిస్ కోటను సందర్శిస్తుంటారు. లూయిస్-13 ఈ కోటను సాధారణ వేట వసతి గృహంగా నిర్మించారు. అతని మరణానంతరం లూయిస్-14 క్రీ.శ.1661 నుండి 1715 వరకు అనేక మార్పులు చేసి ఫ్రాన్స్ వాస్తవ రాజధానిగా ఒక రూపాన్నిచ్చాడు. ఇదే స్థితిని లూయిస్-15, లూయిస్-16 కొనసాగించారు. 1789 తరువాత ఫ్రెంచ్ విప్లవ నేపథ్యంలో ఫ్రాన్స్ రాజ కుటుంబాలు వెర్సల్లిస్‌ను ఖాళీ చేసి రాజధాని ప్యారిస్‌కు తిరిగి వచ్చాయి. ఆ తరువాత 1810 నుండి 1814 వరకు వెర్సల్లిస్‌ను వేసవి నివాసంగా వారు ఉపయోగించారు. 1830 వరకు ఈ కోటలో అర్థవంతమైన మార్పులేవీ జరగలేదు. 1979లో యునెస్కోవారు దీన్ని ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో చేర్చారు.

## మెగ్రి జ్వింజర్ కోట

పోలండ్ రాజైన రెండవ ఆగస్టస్ తొలుత ఈ భవన నిర్మాణాన్ని ప్రారంభించాడు. ఈ నిర్మాణం 1710లో ప్రారంభించగా 1928లో పూర్తయింది. జర్మనీలోని డ్రెస్డెన్‌లో మెగ్రి జ్వింజర్ కోటను నిర్మించారు. రెండవ ఆగస్టస్ ఈ ప్రాంత వాసులకు ఈ భవనంలో విందులు ఇచ్చేవాడు. ఫెరొమోసర్ అనే శిల్పి పర్యవేక్షణలో మెగ్రి జ్వింజర్ కోటను నిర్మించారు. ఈ కోట ఉత్సవాలకు, కళలకు నిలయంగా ఉండేది. 1728లో ఇక్కడ గ్రంథాలయం ఉండేది. చిత్రలేఖనం, గృహ నిర్మాణాలు చేయడం, కళారూపాల తయారీ ఇత్యాదివి నేర్పేవారు. ఆ సమయంలో ఇక్కడ ఎంతో కళా సంపద ఉండేది. అరుదైన కళారూపాలు భద్రపరిచే ప్రదర్శన శాలగా ఇది విరాజిల్లింది. తొలుత ఈ కోటను 'మెగ్రి పెపెక్స్ ఆఫ్ బారక్' అని పిలిచేవారు. అద్భుతమైన ఆకృతితో నిర్మించిన ఈ కోట యూరప్ చరిత్రలో ఓ కళానిలయంగా భాసిల్లింది. రెండవ ఆగస్టస్ కుమారుడి వివాహం ఆస్ట్రియా రాజకుమార్తెతో జరిగిన సందర్భంలో పశ్చిమం వైపు రెండు గ్యాలరీలతో పాటు తూర్పు వైపున కూడా మరికొన్ని నిర్మాణాలు చేపట్టారు. ఇన్ని నిర్మాణాలు చేపట్టిన కారణంగా మెగ్రి జ్వింజర్ కోట మూడు వైపులా మూసివేసినట్లు కనిపిస్తూ రాజప్రాసాదం మాత్రం తెరచి వున్నట్లు కనిపిస్తుంది. రెండవ ఆగస్టస్ 1733లో మరణించడంతో మెగ్రి జ్వింజర్ కోటను ఎవరూ సరిగా పట్టించుకోలేదనే చెప్పాలి. దాంతో కొంత కాలం దాని ప్రాభవం తగ్గింది. 1847-1854 మధ్య కాలంలో వాస్తుశిల్పి గాట్‌ఫ్రెడ్ ఒక ఆర్ట్ గ్యాలరీ నిర్మించాడు. 1945లో సంభవించిన యుద్ధ కారణాల వల్ల జరిగిన బాంబు దాడిలో ఈ గ్యాలరీ పతనమైంది. ఆ తరువాత కొన్నేళ్లకు ఈ గ్యాలరీని తిరిగి పునరుద్ధరించి వందలాది మంది ఇటాలియన్ కళాకారులు చిత్రించిన చిత్రాలు, రూపొందించిన కళాఖండాలను ఇక్కడ ఉంచి జీవం పోశారు. 1950లో ఒకసారి, 1960లో మరోసారి ఈ కోటకు అనేక మరమ్మత్తులు చేసి పునరుద్ధరించారు.

## న్యూష్వాన్‌స్టైయిన్ కోట

న్యూష్వాన్‌స్టైయిన్ కోటను జర్మనీలోని బవేరియాలో నిర్మించారు. బవేరియా జర్మనీలో అతి పెద్ద రాష్ట్రం. జర్మన్ రాజు లూయిస్-2 గొప్ప సంగీత కళాప్రియుడు. ఇతను అనేక కోటలు, కళా నిలయాలు, విశ్రాంతి భవనాలు నిర్మించాడు. అటువంటి కోటల్లో ఒకటి న్యూష్వాన్‌స్టైయిన్ కోట ఒకటి. ఈ కోట నిర్మాణం 1859లో ప్రారంభం కాగా 1892లో పూర్తి చేశారు. నాటి శిల్పకారులైన డాల్‌మెన్, రీడిల్, కోఫ్‌మెన్ పర్యవేక్షణలో ఈ కోటను నిర్మించారు. అయితే లూయిస్-2 ఈ కోటలో నివసించలేదు. 1885లో స్టారన్‌బెర్గ్ కొలను పక్కనగల స్లాస్‌బెర్గ్‌కు తన నివాసాన్ని మార్చుకుని అక్కడే మరణించాడు. నాలుగంతస్తులు గల ఈ కోట నేడు బవేరియా వాసులకు పర్యాటక పరంగా ఆదాయం తెచ్చిపెడుతోంది. 60 మీటర్ల ఎత్తు ఉండే ముఖ ద్వారం ద్వారా ప్రవేశిస్తే రాజమందిరంలోకి ప్రవేశించవచ్చు. ఇక్కడి గదులు ఒకదాన్ని మించి మరొకటి ఉంటాయి. ఇక్కడ మధ్య యుగాల రాజుల తైలవర్ణ చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తాయి.



లూయిస్-2 సింహాసన గది బైజాంటెయన్ పద్ధతిలో ఒక ప్రత్యేక శైలిలో నిర్మించారు. 139 మెట్ల పైన తెల్ల రాతి ఫలకంపై బంగారు సింహాసనం నిలబెట్టాలని లూయిస్-2 నిర్ణయించాడు.

అయితే ఆ పని పూర్తి కాకుండానే లూయిస్-2 మరణించాడు. ఇప్పుడు న్యూష్వాన్‌స్టైయిన్ కోట లూయిస్-2 కళా హృదయానికి జ్ఞాపకంగా నిలిచి పర్యాటకుల్ని విశేషంగా ఆకర్షిస్తోంది. ✦

సింగిల్ పేజీ కథ

# అంతు చిక్కని ప్రశ్న

పి.ఎల్.ఎన్. మంగారత్నం

ఆరోజు....

ఆయనతో కలిసి వెళ్లి ఏ.టీ.ఎం. సెంటర్లో కాస్త ఎక్కువ మొత్తంలోనే డబ్బులు డ్రా చేసాను. వాటిని అక్కడే పర్స్‌లో పెట్టుకుంటూ అనుకున్నాను... "ఇంటికి వెళ్లేంతవరకు దీన్ని తెరవకూడదు" అని.

పైగా నిండుగా, లావుగా కూడా ఉండడంతో జాగ్రత్తగానే పట్టుకున్నాను.

అయితే..

దారిలో పండ్ల బండి కనిపిస్తే మాత్రం ఆగమన్నాను.

ఎన్నో రోజులుగా ఆయన్ని పండ్లు తెమ్మంటే తేవడం లేదని నేనే కొనాలనుకున్నాను. ఓ కర్బూజా పండు, నూట ఇరవై చెబితే వంద రూపాయలకి బేరం చేసాను.

పర్స్‌లో చెయ్యి పెట్టకూడదు అనుకున్నందుకు "ఓ వంద రూపాయలు ఉన్నాయేమో! చూడండి" అన్నా.

రెండు వందల రూపాయల నోటు తీసి ఇచ్చారు. అతడు వంద చిల్లర ఇస్తుంటే వచ్చాను కదా! మళ్లీ మళ్లీ తిరిగే పని లేకుండా దానిమ్మలు కూడా కొనాలనిపించింది.

"అవి ఎలాగా?" అన్నాను దానిమ్మలు చూపిస్తూ.

"అవి ఒక్కోటి డెబ్బై రూపాయలమ్మా! మీకు నూట పది రూపాయలకు రెండు ఇస్తాను" అన్నాడు.

"ఏమక్కరలా!" అని విసుక్కుంటూ అతను ఇవ్వబోయే చిల్లర కోసం చెయ్యి చాచారు ఆయన.

అయినా నేను కొనాలనే నిర్ణయించుకోవడంతో అతని చేతిలో నోటు తీసుకోకుండానే "ఓ పది రూపాయలు ఉన్నాయేమో! చూడండి.." అన్నాను మళ్లీ.

ఆయనకి నేను అలా దానిమ్మలు కొనెయ్యడం ఇష్టం లేదు కాబట్టి "లేవు" అన్నారు కోపంగా.

అందుకు తప్పనిసరి పరిస్థితుల్లో పది రూపాయల కోసం నా బ్యాగు తెరవాల్సి వచ్చింది.

"లేకపోతే పోనీయండి అమ్మగారూ! రేపు వచ్చినప్పుడు ఇద్దురుగాని లెండి.. నేను ఎప్పుడూ ఈ చెట్టు దగ్గరే ఉంటాను" అని చెప్పాడు అతను.

ఇప్పుడు బయటకు అంటూ వస్తే డాక్టర్ దగ్గరకీ, ఇలాంటి అత్యవసర పరిస్థితికీ తప్ప ఇంట్లోంచి బయటకు కదిలేదే లేదు. అతనికి ఇవ్వాల్సిన డబ్బుకోసం నేను మళ్లీ బయటికి రాగలనా?

"నువ్వు ఉంటావు సరే... నేను రావద్దూ!" అన్నాను.



అతను డబ్బులు తీసుకుంటూ "మన డబ్బులు అయితే మనకు ప్రాప్తం ఉంటాయండీ" అన్నాడు.

వ్యాపారం చేసుకునేవాళ్లు కాస్త అదృష్టాన్ని నమ్ముకుంటారు. ఎందుకంటే కొందరు గీచి గీచి బేరం ఆడితే నా లాంటివాళ్లు ఎంతో కొంతకి కొనేస్తారు.

అతనికి డబ్బులు ఇచ్చి, పండ్ల కవరుతో బండి ఎక్కాను.

........

ఐదు నిమిషాల్లో ఇల్లు చేరుకుంటాం అనుకుంటుండగా... మా వీధి మలుపులో ఎందుకనో బండి ఆపారు ఆయన. ఏం పనబ్బా! ఇక్కడ? అదీ వాచీ షాపు ముందు. మా ఇంట్లో వాచీలు ఏమీ పాడైలేవు కదా! అనుకున్నాను.

నేను ఎక్కువసేపు ఆ పండ్ల బ్యాగుని పట్టుకోలేను.. అన్న ఉద్దేశంలో ఆయన నా చేతిలోంచి ఆ సంచీ తీసుకుని బండి వెనక ఉన్న హుక్కుకి తగిలించి షాప్‌లోకి నడిచారు.

నన్నూ పిలవడంతో ఇంత నడిరోడ్డు మీద పండ్లు వదిలేస్తే పోతూ పోతూ ఎవరైనా తీసుకుపోతారన్న ఆలోచనలో నేను ఆ బ్యాగు బండి నుంచి తీసి షాప్‌లోకి నడిచాను.

ఆయన సెల్‌కి వాట్సాప్ రావడం లేదట.... షాపతను చూస్తానని అన్నాడట.

అందుకోసం ఆయన ఆగారు. అలాగే నా సెల్‌ఫోన్‌లో ఉన్న ఫ్రంట్ కెమెరా కూడా సరిగ్గా పని చేయకపోతే అదీ చూస్తానని అన్నాడట.

అక్కడే నిలబడి షాపుని పరిశీలిస్తుంటే "ఏదీ... నీ సెల్‌ఫోన్?" అంటూ అడిగారు ఆయన.

అక్కడే ఉన్న ఐరన్ కుర్చీలో పండ్ల కవరు ఉంచి పర్స్‌లోంచి సెల్‌ఫోన్ తీయబోతుంటే పండ్లు ఉన్న కవరు కుర్చీవాలు నుంచి జరిగి దబ్బుమని కింద పడిపోయింది.

నేను కవర్ దగ్గరికి ముడి వెయ్యకపోవడంతో అందులో ఉన్న ఒక దానిమ్మ పండు దన దన మంటూ దొర్లుకుంటూ పోయి, చివరగా ఉన్న మురికి కాలువలోకి జారిపోయింది.

చేసేది ఏమీ లేక ఆయనకి సెల్‌ఫోన్ తీసి ఇచ్చి మరో దానిమ్మ పండు కోసం ఆ కుర్చీ పక్కన వెతికాను... కానీ అదీ కనిపించలేదు.

కాస్త ముందుకు వెళ్లి చూస్తే రెండు దానిమ్మ పండ్లూ మురికి కాలువలోనే కనిపించాయి. అంటే- నా నూట పది రూపాయలూ మురికి కాలువపాలు అయిపోయాయి. కవరు బండికి తగిలించి ఉంచినా అలాగే ఉండేవేమో!

కవర్‌లో ఉండిపోవడంతో పెద్దదైన కర్బూజా పండు మాత్రం ఎటూ దొర్లలేక పడ్డ చోటే ఉండిపోయింది.

అప్పుడు పండ్ల దుకాణం అతని మాటలు గుర్తుకు వచ్చాయి.

"ప్రాప్తం ఉంటే మన డబ్బులు మనకు వస్తాయి అని" మరి ఆ డబ్బులవే కదా అవి.

ఆ పళ్లు మాకు ఎందుకు ప్రాప్తం లేకుండా పోయాయి? అన్నది అంతు చిక్కని ప్రశ్న అయిపోయింది నాకు.

# జీవితంలో మంచి మార్పు రావాలంటే?



**వాస్తువార్త**
**వాస్తు విద్వాన్ సాయిశ్రీ**
**డా॥ దంతూరి పండరినాథ్**
**3-2-4, కింగ్స్‌వే, సికింద్రాబాద్**
**సెల్: 9885446501/9885449458**


**ఎస్.సంఘమిత్ర – కాకినాడ**

**ప్రశ్న: గత ఇరవై సంవత్సరాలుగా సమస్యల్లో పడిపోయాం. పిల్లలని ఎలాగో చదివించగలిగాం. మా ఆయన డాక్టర్. అయినప్పటికీ మా పరిస్థితి ఏమీ బాగాలేదు. ఇంటి ప్లాను గీసి పంపిస్తున్నాం. మీరు ఇచ్చే వాస్తు సలహాలు చదువుతుంటాం. మా జీవితాల్లో మంచి మార్పు రావాలంటే ఏం చేయాలో తెలియచేయగలరు.**

**జవాబు:** మీ ఇంటి ప్లాను చూసాను. మీరు ఒకే ఒక్క మార్పు చేయండి. వీధిలో నుండి ఇంట్లోకి నడిచే గుమ్మం సరైన స్థానంలో లేకపోవడం వల్ల మీరు ఇంట్లో నడిచే తీరు నీచ స్థానంలో జరుగుతున్నది. ఆ గుమ్మాన్ని ప్రస్తుతం అరుగు వున్నచోట కిటికీకి ఇటు పక్కన అంటే పశ్చిమ వాయవ్యం వైపుకి మార్చండి. లోపలి గది గుమ్మాన్ని, దొడ్డి వైపుకు వెళ్లే గుమ్మాన్ని కూడా ఈ పశ్చిమ వాయవ్య గుమ్మానికి ఎదురుగా వచ్చేట్టు మార్చుకుంటే చాలు. మీరు ఇంట్లో నడిచే నడక ఉచ్చ స్థానంలో సాగి మీ సమస్యలు చాలా వరకు పరిష్కారమవుతాయి. అదే విధంగా ఆర్థిక పరిస్థితి కూడా మెరుగవుతుంది.

## ఏకాగ్రత కుదరాలంటే?

**జి.భాస్కర్ – వరంగల్**

**ప్రశ్న: నేను కట్టబోయే ఇంటి ప్లాను పంపిస్తున్నాను. దానికి కిటికీలు, తలుపులు, మెట్లు ఏది ఎక్కడుండాలో పూర్తి వివరాలు తెలుపగలరు. నేను సాయి భక్తుడిని. పూజా సమయంలో మనసుకు ఏకాగ్రత కుదరడం లేదు.**

**జవాబు:** మీరు కట్టబోయే ఇంటికి పూర్తి వివరాలు కావాలంటే అవి పత్రికా ముఖంగా ఇవ్వడం కుదరదు. ఒకసారి 'వాస్తుభూమి' పుస్తకం చూడండి. అందులో వున్న 'నమూనా ఇళ్ల చిత్రపటాలు' స్టడీ చేస్తే మీకు అవసరమైన వివరాలు సులభంగా తెలిసిపోతాయి.

ఇక పూజా సమయంలో ఏకాగ్రత అంటారా? అసలు ఏకాగ్రత కోసం మనం ప్రయత్నం చేయటమే మనలో వున్న లోపం. మనసు, దేహం, పూజా.. అన్నీ ఆయనవే. వాటి విషయం ఆయనకే వదిలేసి, నిశ్చింతగా మన పని మనం చేసుకుపోవడం ఉత్తమం. 'సాయిబాబా మీద మనకెంత నమ్మకం వుంటే మనం అంత నిశ్చింతగా వుండొచ్చు. మన నమ్మకాన్ని ఆయన ఎప్పుడూ ఎప్పుడూ వమ్ము చేయడు.

## పరిస్థితులు చక్కబడాలంటే?

**సి.వసుంధర – హైదరాబాద్**

**ప్రశ్న: ప్రస్తుతం మా ఇంట్లో ఒకళ్లకొకళ్లకు పడటం లేదు. మా తత్వాలు కలవడం లేదు. అనేక అప్పుల్లో కూరుకుపోయాం. ఊళ్లో చాలా మందితో ఊరికే తగవులు వస్తున్నాయి.**



**ఇంట్లో శుభ కార్యం చేద్దామంటే కుదరటం లేదు. మీరు సరైన సలహా ఇస్తారన్న నమ్మకంతో ఈ ఉత్తరం రాస్తున్నాను. మా ఇంటి ప్లాను పంపిస్తున్నాను. ఇది మా స్వంత ఇంటి ప్లాను. నేను చదువు కోసం ఇక్కడ ఉంటున్నాను.**

**జవాబు:** మీరు కట్టిన ఇల్లు ఈశాన్యం చూడాలన్న తలంపుతో మొత్తం ఇంటినే ఈశాన్యానికి తిప్పి కట్టారు. అది ఘోరమైన తప్పు. చక్కటి దీర్ఘ చతురస్రాకార స్థలంలో అలాంటి ఇల్లు కట్టడం వల్ల అది అనేక వాస్తు దోషాలను నిలయమైపోయింది. ఈ ఇంటిని సమూలంగా పడగొట్టి మళ్లీ సరైన విధంగా కట్టాల్సి ఉంటుంది. అంతవరకు వాయవ్యాన్ని మూసేస్తూ వున్న పశువుల కొట్టాన్ని ముందు పూర్తిగా తీసేయడం వల్ల మీకు కొంత ఉపశమనం తప్పక కలుగుతుంది.

## మనశ్శాంతి లేదు..?

**ఎస్.రాగిణి – నాగర్‌కర్నూలు**

**ప్రశ్న: మీరు చెప్పినట్లుగా నైరుతి మూలన ఖాళీని కప్పివేసి మూసాం. చీకట్లో వుండటం వల్ల గోడకు చిన్న వెంటిలేటరు పెట్టించాం. ఇతర మార్పులు కూడా చేసాం. బాబా దయ వల్ల మా అమ్మాయికి మంచి సంబంధం కుదిరి, పెళ్లి జరిపించాం. తనఖాలో వున్న ఇంటిని విడిపించాం. అయినా చికాకులు?**

**జవాబు:** ఇంటిఫ్లోర్ వాయవ్యానికి పల్లంగా వుండకూడదు. తూర్పున వున్న అటక తీసివేసి, ఫ్లోర్‌ని ఈశాన్యానికి పల్లంగా సరిచేయడం వలన మీకు ఎదురవుతున్న కొన్ని చికాకులు కూడా దూరమవుతాయి.

## మెట్లు సరిసంఖ్యలోనే ఉండాలా?

**పి.పావని – తిరుత్తణి**

**ప్రశ్న: మెట్ల నిర్మాణంలో మెట్లు మొత్తం సరి సంఖ్యలో వుండాలా? బేసి సంఖ్యలో వుండాలా?**

**జవాబు:** సరి సంఖ్యలో వుండాలి. సాధారణంగా మొదటి అంతస్తు చేరుకోడానికి పద్దెనిమిది మెట్లు శ్రేష్ఠం.

## వాయవ్యంలో బావి ఉండవచ్చా?

**సి.మాధవి – హైదరాబాద్**

**ప్రశ్న: వాయవ్యంలో బావి వుండటం మంచిది కాదా?**

**జవాబు:** బావి తూర్పు, ఈశాన్య, ఉత్తర భాగంలో మాత్రమే వుండాలి. వాయవ్యంలో బావి వుండటం మంచిది కాదు. ✦

# వారఫలం



శ్రీమతి ములుగు శివజ్యోతి, ప్రముఖ జ్యోతిష్కురాలు
నారాయణ నాయక్ కాంప్లెక్స్, 2వ అంతస్తు,
గాంధీ జ్ఞానమందిర్ వెనుక, కోఠి, హైదరాబాద్-1
ఫోన్: 9849453449, 9440927795

## మేషం



సంఘంలో గౌరవం పొందుతారు. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. విందు-వినోదాలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. బంధువుల నుంచి కీలక సమాచారం అందుతుంది. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. అరటినార వత్తులు, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం మంచిది.

## వృషభం



ప్రయాణాలలో నూతన వ్యక్తులు పరిచయమై మిత్రులుగా మారతారు. రుణాలు తీర్చి ప్రశాంతత పొందుతారు. పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. దూర ప్రాంతాల నుంచి శుభ వార్తలు అందుకుంటారు. వాహన సౌఖ్యం పొందుతారు. నూతన విద్యలపై ఆసక్తి కనబరుస్తారు. అందుకవసరమైన అవకాశాలు కలిసివస్తాయి.

## మిథునం



ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. శ్రమ తప్ప ఫలితం ఉండదు. జీవిత భాగస్వామి నుంచి ధన లాభం పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. కాంట్రాక్టులు దక్కుతాయి. రెన్యువల్ చేయించుకోగలుగుతారు. అరటినార వత్తులు, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. విద్యార్థులు శుభ యోగం.

## కర్కాటకం



స్థిరాస్తి వివాదాలు తీరుతాయి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సోదరులతో ఏర్పడిన వివాదాలు తీరి ఊరట చెందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు పొందుతారు. శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయంలో హనుమాన్ సింధూరంతో అర్చన జరిపించి నుదుటన ఆ బొట్టు ధరించండి.

## సింహం



ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. నూతన మిత్రులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. వస్తు, వస్త్ర లాభాలు పొందుతారు. అరటినార వత్తులు, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం మంచిది. సాంస్కృతిక కళల పట్ల ఆసక్తి చూపుతారు.

## కన్య



బంధువులతో ఏర్పడిన ఆస్తి తగాదాలు పరిష్కారం అవుతాయి. నూతన ఒప్పందాలు కుదురుతాయి. ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలలో అపశృతులు ఏర్పడతాయి. ఇంట్లో, వ్యాపార ప్రదేశంలో సాంబ్రాణి, దైవికం పొడితో ధూపం వేయడం మంచిది.

## తుల



మిత్రుల నుంచి విలువైన సమాచారం అందుతుంది. కుటుంబంలో శుభ కార్యాల ప్రస్తావన ఉంటుంది. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. విందు-వినోదాలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. మీ మీద వున్న బాధ్యతలను సమర్థవంతంగా పూర్తి చేస్తారు. విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు. వస్తు లాభం పొందుతారు. సంతానం గురించి అధికంగా ఆలోచిస్తారు. రుణాలు చేస్తారు.

## వృశ్చికం



వృత్తి, వ్యాపారాల్లో ఎదురైన చికాకులు కొంతవరకు తీరుతాయి. అనుకోని సమస్యలు ఎదురైనా వాటిని అధిగమించి ముందుకు సాగుతారు. ఆర్థిక ఇబ్బందులు కొంతవరకు తీరుతాయి. సోదరుల నుంచి ధన లాభం పొందుతారు. శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయంలో హనుమాన్ సింధూరంతో అర్చన జరిపించి నుదుటన ఆ బొట్టు ధరించండి. ఆరోగ్య సలహాలు, సూచనలు తూచా తప్పకుండా పాటించండి.

## ధనుస్సు



ప్రముఖులతో పరిచయాలు, స్నేహాలు ఏర్పడతాయి. విందు, వినోదాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. కాంట్రాక్టులు లభిస్తాయి. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. అరటినార వత్తులు, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం శుభప్రదం. ప్రత్యేక కోర్సులు చేయాలన్న విద్యార్థుల ఆలోచనలు ఫలించే సూచనలు అధికంగా ఉన్నాయి.

## మకరం



రుణాల నుంచి విముక్తి పొందుతారు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. అనుకోని ఆహ్వానాలు అందుకుంటారు. నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు. అన్య భాషలు నేర్చుకోవాలన్న అభిలాష కనబరుస్తారు. ఆరోగ్య సలహాలు, సూచనలు తూచా తప్పకుండా పాటించండి.

## కుంభం



పనులలో ఎదురైన ఆటంకాలు, చికాకులు కొంతవరకు తీరుతాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. వివాదాలకు దూరంగా ఉంటే చాలా మంచిది. ప్రయాణాలు లాభిస్తాయి. విద్యార్థులు కొత్త కోర్సుల ఎంపిక విషయంలో అవసరమైన జాగ్రత్తలు పాటించడం అవసరం.


## మీనం




అనుకున్న కార్యక్రమంలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. పట్టుదల పెరుగుతుంది. సోదరులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. కాంట్రాక్టులు లాభిస్తాయి. శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయంలో హనుమాన్ సింధూరంతో అర్చన జరిపించి ఆ బొట్టును నుదుటున ధరించండి. విద్యార్థులు నూతన విద్యలపై ఆసక్తి చూపిస్తారు. శుభ వార్తలు వింటారు.

# ఈ వారం కా'ర్టూన్స్'


ఆయన తప్పిపోయి నెల దాటింది.. ఇంట్లో పత్రిక
వంటతేదు, బొత్తాంబ కంపుకొడుతున్నాయి సార్..!!!


రెండు లివర్లు ఎగస్ట్రా అవ్వుద్ది!!
లంచం ఇవ్వడం తీసుకోవడం నేరం!!
సెక్షన్ ఆఫీసర్
Zakir...


వాళ్ళు గాత్రెలు తిని చెవి పోగులు నా చేతికిచ్చారు
నేనా పోగులు ఇన్స్యూరెన్స్ వాళ్ళకిచ్చి ప్రైసు తీసుకున్నా!!
సిట్టింగ్ జడ్జి
Zakir...



న్యూజిలాండ్‌లోని కోకోహె బీచ్‌కు సంబంధించిన చిత్రాలివి. ఈ బీచ్‌లో ఇసుకతో పాటు లెక్కపెట్టలేనన్ని గోళాకార, పాక్షిక గోళాకార, కొన్ని పగిలిపోయి, అర చేతిలో పట్టే రాళ్లు వున్నాయి. అలల తాకిడికి ఇలా వివిధ ఆకారాలు సంతరించుకున్నాయేమోనని అంటున్నారు. విచిత్రమైన ఈ రాళ్లను చూడ్డానికి వచ్చే సందర్శకులతో బీచ్ ఎప్పుడూ సందడి సందడిగా ఉంటుందట.







